కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 20 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 291 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ఖోఖో వరల్డ్ కప్ విజేతగా భారత్

2

పరీక్షా పే చర్చకు 3.5 కోట్ల దరఖాస్తులు

తెలుగు రాష్ట్రాల నుండి 50 లక్షల అప్లికేషన్లు

2

భారత రాజ్యంతో పోరాటం

రాహుల్ వ్యాఖ్యలపై నాన్ బెయిలబుల్ కేసు

న్యూఢిల్లీ జనవరి 19 (నిఘా న్యూస్) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ..మిగతా 2లో

ప్రపంచస్థాయి బిజినెస్ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్‌కు పెట్టుబడుల పంట

రూ.450 కోట్లతో విశ్వనగరంలో ఐటీ పార్క్ నిర్మాణం

క్యాపిటల్ ల్యాండ్ గ్రూప్ ప్రతినిధులతో సీఎం రేవంత్ బృందం భేటీ

హైదరాబాద్ జనవరి 19 (నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ముందుకొచ్చింది. సీఎం సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్‌లో మూడో రోజు పర్యటిస్తోంది. అందులో భాగంగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహా రాష్ట్ర బృందం సమావేశమైంది. అనంతరం పెట్టుబడులకు ముందుకొచ్చినట్లు క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఈ మేరకు సంస్థ హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడులు ..మిగతా 2లో

మహా కుంభమేళాలో

అగ్ని ప్రమాదం

గ్యాస్ సిలిండర్ల పేలుడే కారణమని అనుమానాలు

ప్రాణ నష్టం జరగకుండా కాపాడిన అధికారులు

2

నైజీరియాలో పెట్రో మంటల్లో 77 మంది దుర్మరణం

ఏడాదిన్నర కాలంలో 400 శాతం పెరిగిన ఇంధన ధరలు

2

ఆరు నెలల్లో ఏపీకి...

మూడు లక్షల కోట్లు

మోడీ చంద్రబాబు జోడీతో అభివృద్ధి బాట పట్టనున్న ఏపీ

- రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై చింతించకండి
- అంతకు మూడు రెట్లు ప్రగతిని సాధించడం ఖాయం
- సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయి
- 2028 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ప్రకటించారు
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటాను
- ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా
- జగన్ పాలనలో భూ స్థాపితమైన ఏపీ అభివృద్ధి : బాబు

విజయవాడ జనవరి 19 (నిఘా న్యూస్) విధ్వంసం గురించి చింత వద్దు రాష్ట్రంలో మూడింతల ప్రగతి సాధిస్తాం విజయవాడ సమీపంలోని కొడపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో అమిత్‌షా పలు అంశాలపై కీలకంగా ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించకండి. ఏపీ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు.

విధ్వంసం గురించి చింత వద్దు. మూడింతల ప్రగతి సాధిస్తా

ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ 20వ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ పునరంకితమై ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం గత ఆరు నెలల్లోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయడం అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును నిరూపిస్తుందని అన్నారు. ఇది విద్య, వైద్యం, ప్రాథమిక మౌలిక సదుపాయాల ..మిగతా 2లో

వెంటిలేటర్‌పై నుండి ఏపీ బయటపడింది

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలి : సీఎం చంద్రబాబు

2

అమెరికా అధ్యక్షుడి మూడు రోజుల

ప్రమాణ స్వీకార ఉత్సవాలు ప్రారంభం

హాజరైన ప్రపంచ ప్రముఖులు

వ్యాపారవేత్తలు సహచర మంత్రులు

వాషింగ్టన్ జనవరి 19 (నిఘా న్యూస్): ట్రంప్ మూడురోజుల ప్రమాణస్వీకార సంబరాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఫ్లోరిడా నుంచి వర్జీనియాలోని స్టెర్లింగ్‌లో ఉన్న ట్రంప్ ఇప్పటికే నేషనల్ గోల్ఫ్ క్లబ్‌కు చేరుకుని విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ అభిమానులు బాణసంచా కాల్చారు. ఈ విందుకు ముఖేష్ అంబానీ, నీతా అంబానీలు హాజరయ్యారు. వాషింగ్టన్ డీసీలో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు ఏర్పాటు చేసిన విందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ హాజరయ్యారు. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రపంచంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలు, ప్రపంచ వ్యాపార ప్రముఖులు, ట్రంప్ మంత్రివర్గంలోని నామినేటెడ్ సభ్యులు పాల్గొన్నారు. ఎంత్రిఎం డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ బన్సాల్, ట్రిబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా వంటి ఇతర భారతీయ పారిశ్రామిక వేత్తలతో పాటు అంబానీ కుటుంబం ఈ విందులో కనిపించింది. భారత్‌లో ట్రంప్ టవర్స్ ఏర్పాటులో కల్పేష్ మెహతా కీలక భాగస్వామి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోలను షేర్ చేశారు. అలాగే ప్రమాణ స్వీకారానికి ముందు ట్రంప్‌ను ముఖేష్ అంబానీ, నీతా అంబానీలు కలిశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఇది కాకుండా, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ జుకర్‌బర్గ్ ..మిగతా 2లో

ఐక్యత సమానత్వ సంగమంగా

మహాకుంభ మేళా

మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ జనవరి 19 (నిఘా న్యూస్) మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ..మిగతా 2లో

ఆర్థిక శాఖలో ఏడు నుండి 10 శాతం కమిషన్లు

కమిషన్ లేనిదే చిన్న బిల్లు కూడా పాస్ అవడం లేదు

నా జీవితంలో ఇంతటి అవినీతి అసమర్థ ప్రభుత్వాన్ని చూడలేదు

తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవిపై నో కామెంట్ అన్న ఈటల

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ ఈటల సంచలన ఆరోపణలు

హైదరాబాద్ జనవరి 19 (నిఘా న్యూస్) తన రాజకీయ జీవితంలో ఇంత అసమర్థ,అవినీతి ప్రభుత్వాన్ని చూడలేదని తెలంగాణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడారు. ఆర్థిక శాఖలో కమిషన్ లేకుండా ఒక్క బిల్లు మంజూరు చేయడం లేదని, 7 నుంచి 10శాతం కమిషన్ లేనిదే చిన్న బిల్లు కూడా ఇవ్వడం లేదని సంచలన ఆరోపణలు చేశారు. 'ఇళ్లలో ఉండే వాళ్ళు కూడా దుకాణాలు ఓపెన్ చేశారు. మళ్లీ దొరుకుతదో దొరకదో అన్నట్లు దోచుకుంటున్న ప్రభుత్వం ఇది. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ఎవరితరం కాదు. తెలంగాణ లో రానున్న శకం బీజేపీది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొన్ని నెలల పాటు 'హై డ్రా' పేరిట పేదల ..మిగతా 2లో

పవన్‌ను సీఎం అన్నప్పుడు

లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి?

మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ

అమరావతి జనవరి 19 (నిఘా న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు తనయుడు నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్లు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటివరకు టీడీపీ కార్యకర్తల నుంచే వినిపించగా, ఇప్పుడు సెకండ్ గ్రేడ్ కేడర్ కూడా ఈ డిమాండ్‌ను వినిపిస్తుంది. తాజాగా మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ..మిగతా 2లో

సైఫ్ అలీ ఖాన్‌పై దాడి చేసిన నిందితుడికి పోలీసు కస్టడీ



2

రేవంత్ అబద్ధాలతోనే ఏడాదిలో

42 మంది రైతుల ఆత్మహత్యలు

ఇకనైనా రుణమాఫీపై ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలి

సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు

2

వెంటిలేటర్‌పై నుండి ఏపీ బయటపడింది

గన్నవరం జనవరి 19 (నిఘా న్యూస్): ఏ విపత్తు వచ్చినా ఎన్డీఆర్ఎఫ్ మొదట గుర్తొస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. జపాన్, నేపాల్, తుర్కియేలో ప్రకృతి విపత్తులు వచ్చినపుడు సేవలు అందించిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర యంత్రాంగం పరిష్కరించలేని సమస్యలను ఎన్డీఆర్ఎఫ్ పరిష్కరించిందని చెప్పారు. విజయవాడ సమీపంలోని కొండపావులూరులో నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఐదు రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చేలా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ఐడీఎం) ప్రాంగణాన్ని ఏర్పాటు చేశాం. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎం ప్రాంగణాలకు 50ఎకరాల భూమి కేటాయించాం. వీటిని పూర్తిచేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. దేశంలో సమస్యల పరిష్కారానికి అమిత్‌షా పట్టుదలతో కృషిచేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటం సహా చాలా విషయాల్లో ఆయన వినూత్నంగా ఆలోచిస్తారు. కొన్నిసార్లు అమిత్‌షా పనితీరు చూస్తే నాకు అసూయ కలుగుతుంది. ఏపీ పునర్నిర్మాణంలో వినూత్నంగా

ముందుకెళ్లాలని అమిత్‌షా సూచించారు. ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్నికల సమయానికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ స్థితి నుంచి బయటపడింది. ఏపీ ఇంకా కోలుకోలేదు. రాజధాని అమరావతికి కేంద్రం నుంచి రూ.15వేల కోట్లు ఇచ్చారు.. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్ల ఆర్థికసాయం చేసి ప్రాణం పోశారు. ఇటీవల విశాఖ రైల్వేజోన్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కేంద్రం మద్దతు ఇంకా కావాలి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు జరుగుతున్నాయి. కేంద్రం మద్దతుతో ఏప్రిల్ 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

మోదీ, అమిత్‌షాకు ధన్యవాదాలు: పవన్

అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాట్లాడారు. ప్రమాదాల నుంచి లక్షల మందిని ఎన్డీఆర్ఎఫ్ కాపాడిందన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్, అచ్యుతాపురం సెజ్ ఘటనలు.. విజయవాడ వరదల సమయాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సేవలను పవన్ గుర్తుచేశారు. దక్షిణ భారతకు సంబంధించి ఎన్డీఆర్ఎఫ్ ప్రధాన కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడంపై ప్రధాని మోదీ, అమిత్‌షాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఖోఖో వరల్డ్ కప్ విజేతగా భారత్

న్యూఢిల్లీ జనవరి 19 (నిఘా న్యూస్) మహిళల తొలి ఖోఖో వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్లో నేపాల్ పై 78-40 తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా అవతరించింది. ఛేజింగ్, డిఫెన్స్ లో మన అమ్మాయిలు పైచేయి సాధించారు. తొలిసారి జరిగిన ఈ వరల్డ్ కప్లో 23 దేశాలు పాల్గొన్నాయి.

మహా కుంభమేళాలో అగ్ని ప్రమాదం

మహా కుంభమేళా జనవరి 19 (నిఘా న్యూస్) ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో ఆదివారం సాయంత్రం సెక్టార్ 19 క్యాంప్‌సైట్ ప్రాంతంలో రెండు మూడు సిలిండర్లు పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా వేదిక వద్ద ఇప్పటికే నిలిపి ఉంచిన అనేక అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. స్థానిక అధికారులు, పోలీసులు, అగ్నిమాపక శాఖల సమన్వయంతో వెంటనే ప్రయత్నాలు ప్రారంభించి, స్వల్ప వ్యవధిలో విజయవంతంగా మంటలను ఆర్పారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, క్యాంప్ సైట్‌లో మంటలు చెలరేగాయి, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అనేక గుడారాలను మంటల్ని చుట్టుముట్టాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బందికి సహాయం చేసింది. అనేక గుడారాలు మంటల్లో బూడిదయ్య చుట్టుపక్కల గుడారాల్లో నివసిస్తున్న ప్రజలను భద్రత కోసం ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం జరగలేదని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. పరిపాలన యంత్రాంగం తక్షణ సహాయ, రెస్క్యూ ఆపరేషన్‌లను అందిస్తోంది. ప్రతి ఒక్కరి భద్రత కోసం మేము గంగను ప్రార్థిస్తున్నాము" అని రొనుకొచ్చింది. ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ప్రత్యక్ష సాక్షులను, అధికారులను అడిగి ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. అగ్నిప్రమాదానికి గురైన వారికి సహాయం అందించాలని సీనియర్ అధికారులకు సూచించారు.

నైజీరియాలో పెట్రో మంటల్లో 77 మంది దుర్మరణం

ఏడాదిన్నర కాలంలో 400 శాతం పెరిగిన ఇంధన ధరలు

న్యూఢిల్లీ జనవరి 19 (నిఘా న్యూస్) పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు జరిగింది. దీంతో పెట్రోల్‌ను పంపు చేస్తున్నవారితోపాటు చుట్టుపక్కన పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరుకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండు వారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గతేడాది అక్టోబర్‌లో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153 మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.

భారత రాజ్యంతో పోరాటం

మొదటి పేజీ తరువాయి...

ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

పవన్‌ను సీఎం అన్నప్పుడు.. లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి?

మొదటి పేజీ తరువాయి...

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని అడిగారు. నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేశారు. ఎవరి పార్టీ కార్యకర్తల మనోభావాలు వారికి ఉంటాయని, దీన్ని సోషల్ మీడియా, మీడియా ఛానళ్లు వక్రీకరించడం సరికాదని హితవు పలికారు. నారా లోకేశ్ కష్టాన్ని గుర్తించాలని కేడర్ కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఓడిపోయి, భవిష్యత్తు ఏంటో కూడా తెలియని జగన్నే సీఎం.. సీఎం అని అంటున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కూడా జనసేన కార్యకర్తలు సీఎం.. సీఎం అని పిలుస్తున్నారు. అలాంటిది తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం అంటే తప్పేంటి అని నిలదీశారు. కరుడుగట్టిన టీడీపీ కార్యకర్తగా లోకేశ్ డిప్యూటీ సీఎం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇది తన ఒక్కడి అభిప్రాయం కాదని, కార్యకర్తల మనసులోని మాట అని చెప్పారు. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని. అది కార్యకర్తలు అందరికీ శిరోధార్యం అని స్పష్టం చేశారు. నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి ప్రతిపాదనను తాను సమర్థిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి నారా లోకేశ్ వంద శాతం అర్హుడని పేర్కొన్నారు. రాజకీయంగా అనేక దక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువగళం పాదయాత్రతో తనలోని నాయకత్వ లక్షణాలను లోకేశ్ నిరూపించుకున్నారని అన్నారు. లోకేశ్ బాబు పోరాట పటిమను చూసి టీడీపీ కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి, ఆయన నాయకత్వానికి జై కొట్టిందని తెలిపారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన లోకేశ్ పేరును పరిశీలించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

సైఫ్ అలీ ఖాన్‌పై దాడి చేసిన నిందితుడికి పోలీసు కస్టడీ

ముంబై జనవరి 19 (నిఘా న్యూస్) బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన నిందితుడు గురించి ముంబయి పోలీసులకు కీలక విషయాలు వెల్లడించారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో నిందితుడికి బంగ్లాదేశ్‌తో సంబంధాలు ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 16న తెల్లవారు జామున 2గంటలకు సైఫ్ అలీఖాన్‌పై అతని ఇంట్లోనే దాడి జరిగింది. బాంద్రా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఇప్పటికే ఓ నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు మొహమ్మద్ షరీఫుల్ ఇస్లాం షాజాద్‌గా పేర్కొన్నారు పోలీసులు. నిందితుడు దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ఇంట్లోకి ప్రవేశించాడని, అతను బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు తెలిపారు. అతనివద్ద భారత్‌కు చెందిన గుర్తింపు పత్రాలు లేవని డీసీపీ దీక్షిత్ గేదం తెలిపారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన తర్వాత పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడని పేర్కొన్నారు. ఐదారు నెలల కిందట ముంబయికి వచ్చినట్లు వివరించారు. మొదట నిందితుడు హౌస్‌కీపింగ్ ఏజెన్సీలో పని చేసే వాడని పేర్కొన్నారు. నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, కస్టడీకి కోరనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేసు విచారణ జరుగుతుందన్నారు. నిందితుడిని పోలీసులు శనివారం రాత్రి 2.50 గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలోనే కార్మికులతో కలిసి నివాసం ఉంటున్నాడు. బంగ్లాదేశ్ నుంచి భారత దేశానికి రావడానికి అనేకసార్లు తన పేరును మార్చుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

పరీక్షా పే చర్చకు 3.5 కోట్ల దరఖాస్తులు

తెలుగు రాష్ట్రాల నుండి 50 లక్షల అప్లికేషన్లు

న్యూఢిల్లీ జనవరి 19 (నిఘా న్యూస్) ప్రధాని మోదీ నిర్వ హించే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమానికి 3.5 కోట్లకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల నుంచే దాదాపు 50 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల సందర్భంగా ఒత్తిడికి గురి కాకుండా ఉండటంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మోదీ చర్చిస్తారు. కాగా పరీక్షా పే చర్చా ఎడిషన్-8 నిర్వహణ తేదీ ఇంకా ప్రకటించలేదు.

ఆర్థిక శాఖలో ఏడు నుండి 10 శాతం కమిషన్లు

మొదటి పేజీ తరువాయి...

ఇండ్లు కూల్చింది.కొన్ని నెలల పాటు మూసీ పేరిట ఇండ్లు కూల్చింది. ఈ మధ్య కాలంలో దేశంలోనే పెద్దదైన,అతి పురాతనమైన స్లమ్ బాలాజీనగర్,జవహర్ నగర్ స్లమ్ ఏరియాల్లో ఈ ప్రాంతంలో రాష్ట్ర ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వలస వచ్చిన ఎంతోమంది కూలీలు,పేదలు నివసిస్తున్నారు.ఇక్కడి ప్రజలు కబ్జా చేసుకుని ఇండ్లు కట్టుకోలేదు.డబ్బులు పెట్టి కొని కట్టుకున్నారు. బ్రిటీష్ కాలంలో ఈ భూమిని సైనికులకు కేటాయించారు.ఆ భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదు.కేర్ టేకింగ్ మాత్రమే చేపట్టాలని 1951లోనే స్పష్టంచేశారు.సైనికులు కొందరు ఆ భూమిని అమ్ముకుంటే వారి నుంచి పేదలు కొనుక్కున్నారు. గతంలోనూ కాంగ్రెస్ మంత్రి కమటం రాంరెడ్డి ఆ ప్రాంతంలో ఇండ్లను కూల్చాలని మిషన్లను పంపారు.మళ్లీ ఇప్పుడు రేవంత్ కూల్చివేతలు చేస్తున్నారు.బాలాజీ నగర్‌లో పేదల ఇండ్లను కబ్జా చేసుకునేందుకు,అమ్మకాలు,కొనుగోలు చేసే బ్రోకర్లు ఎక్కువై పోయారు. రెవెన్యూ అధికారుల ఆగడాలు ఎక్కువైపోయాయి. డబ్బులు ఇస్తే తప్ప మీ ఇండ్లు కూల్చివేతలు ఆగవని చెబుతున్నారు.రెవెన్యూ అధికారులే బ్రోకర్లుగా మారారా? అనే సందేహాలు వస్తున్నాయి. రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు డబ్బులిస్తే తప్ప రేకుల షెడ్ వేసుకునేందుకు అవకాశం ఇవ్వడంలేదు.ఈ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు లేదని హైకోర్టు కూడా మొట్టికాయలు వేసింది. అయినా ఎలా కూల్చుతున్నారు. మల్కాజిగిరి ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ కు ఈ ప్రాంత ప్రజల బాధలు తెలియవా, పేదల ఇండ్లు కూలిస్తే చూస్తూ ఊరుకోబోం,కొట్లాటకు కూడా మేం సిద్ధం. కాళేశ్వరం విచారణకు సహకరిస్తారా అన్న అంశంపై స్పందించిన ఈటల కాళేశ్వరం విచారణపై అవగాహన లేని వ్యక్తులు ఏదేదో మాట్లాడుతున్నారు.మిడిమిడి జ్ఞానంతో ఉన్నవారు, ప్రొటోకాల్ తెలి యని వారు,అవగాహన లేని మెంటల్ గాళ్లు ఏదోదో మాట్లాడుతారు. ప్రభుత్వ పని విధానం ఎలా ఉంటుందనేది కూడా తెలియని వారు ఇలాంటి మాటలు మాట్లాడుతారు.అన్ని డిపార్ట్ మెంట్లు బిల్లులు చేసి పంపిస్తే బిల్లులు రిలీజ్ చేసిది ఆర్థికశాఖ.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అంశంపై తాను ఎలాంటి కామెంట్ చేయనని ఈటల అన్నారు.

రేవంత్ అబద్ధాలతోనే... ఏడాదిలో 42 మంది రైతుల ఆత్మహత్యలు

హైదరాబాద్ జనవరి 19 (నిఘా న్యూస్): రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి నిలదీశారు. రైతులందరికీ రుణమాఫీ అయిపోయిందని ప్రచారం చేసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా రైతులు తిరుగుతున్న దుస్థితి మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారం మీ రాజకీయ అవసరం తీరుస్తుందేమో గానీ రైతుల ఆవేదన తీర్చదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ కాలేదంటూ బాధలు చెప్పుకుంటున్న మెదక్ జిల్లా టెక్మల్ మండల రైతుల వివరాలను మీకు పంపిస్తున్నామని తెలిపారు. రుణాలు మాఫీ చేసి ఈ రైతుల కన్నీళ్లు తుడవాలని సూచించారు. ముఖ్యమంత్రి రుణమాఫీపై మాట నిలుపుకోండని హితవుపలికారు. అంతకుముందు ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్య చేసుకోవడంపైనా హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు.

రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టాడని హరీశ్‌రావు విమర్శించారు. గతంలో రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేసి, పోలీస్ యాక్ట్ పేరుతో జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కారని విమర్శించారు. రుణమాఫీ జరగక పోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని అన్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పులు తెస్తున్నారని. ఆ అప్పులు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్య పెట్టి 500 బోనస్ అని మోసం చేసి, పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు.ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదన్న విషయం, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మరిచిపోయినట్లున్నారని హరీశ్‌రావు అన్నారు. రైతు సోదరులారా దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండని విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా అందరికీ రుణమాఫీ, రైతు భరోసా, అన్ని పంటలకు 500 బోనస్ హామీలు అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.



ప్రపంచస్థాయి బిజినెస్ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

పెట్టనుంది. దాంతో నగరంలో లక్ష చదరపు అడుగల విస్తీర్ణంలో ఐటీ పార్క్‌ను క్యాపిటల్ ల్యాండ్ నిర్మించనుంది. గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, బ్లూ-చిప్ కంపెనీల డిమాండ్‌కు అనుగుణంగా ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టనుంది. హైదరాబాద్‌లోని ప్రముఖ బిజినెస్ పార్కులైన ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్, ఎవ్వాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ వంటివి క్యాపిటల్ ల్యాండ్ నిర్మించినవే. హైదరాబాద్‌లో ఈ ఏడాది అందుబాటులోకి తెచ్చే విధంగా 25 మెగా వాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే క్యాపిటల్ ల్యాండ్ ప్రకటించింది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ రెండో దశ నిర్మాణాన్ని ఈ ఏడాది ప్రారంభించి 2028కి పూర్తి చేసేలా ప్రణాళిక చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రగతి శీల విధానాలతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యాపార వృద్ధిలో హైదరాబాద్ దూసుకెళ్తోందని క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులు తెలిపారు. బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక మైలురాయి కానుందని వివరించారు.

ఆరు నెలల్లో ఏపీకి... మూడు లక్షల కోట్లు

మొదటి పేజీ తరువాయి...

రంగాల్లో వినియోగించబడుతుందని తెలిపారు.2019-24 మధ్య రాష్ట్రంలో జరిగిన అనేక మానవ తప్పిదాలు అభివృద్ధి తీరుపై ప్రభావం చూపాయని, అయితే ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అమిత్ షా. విపత్కర పరిస్థితుల్లో ఎన్డీఆర్ఎఫ్ ఎలా%ఎ% రెస్క్యూ చేస్తుందో ఎన్డీఏ కూటమి ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ఆదు కుంటుందన్నారు. విశాఖపట్నంలో ఇటీవల ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన గ్రీన్ హైడ్రోజన్ హబ్, అమరావతిలో ఎయిమ్స్ విస్తరణ వంటి ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి కీలకమని పేర్కొన్న అమిత్ షా. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీ ద్వారా ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే కేంద్రం లక్ష్యమని చెప్పారు. అమరావతికి కేంద్రం రూ. 27 వేల కోట్లను అందించిన విషయాన్ని నొక్కి చెప్పారు అమిత్ షా. పోలవరం ప్రాజెక్టు 2028 నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం ఆర్థికంగా సుస్థిరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక అయిన ప్రత్యేక రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశామని, ఇది రాష్ట్ర రవాణా వ్యవస్థకు నూతన శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు. మొత్తంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నా బాధ్యత. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎన్డీఏ మీతో ఉంటుందంటూ అమిత్ షా చేసిన ప్రసంగం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. ఆయన మాటలలో రాష్ట్రం భవిష్యత్తుపై నూతన ఆశలు, ఆత్మవిశ్వాసం చిగురించాయి.

ఐక్యత సమానత్వ సంగమంగా మహాకుంభ మేళా

మొదటి పేజీ తరువాయి...

ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

అమెరికా అధ్యక్షుడి మూడు రోజుల ప్రమాణ స్వీకార ఉత్సవాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

కూడా కనిపించారు. కల్పేష్ మెహతా ట్రంప్, అతని కుటుంబంతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. 45, 47వ అధ్యక్షుడితో ఈ అద్భుతమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగమైనందుకు గౌరవంగా ఉందని చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ తన భార్య మెలానియాతో కలిసి బాణాసంచా కాల్చి ఆనందిస్తున్న వీడియోను కూడా షేర్ చేశారు. ట్రంప్ ప్రమాణ స్వీకారం తర్వాత, అంబానీ కుటుంబం రిపబ్లికన్ మెగా

యాప్రాల్ ఎస్సి స్మశాన వాటికను అభివృద్ధి పరచండి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన బ్యాగరి సంఘం సభ్యులు

నేరేడ్మెట్, జనవరి 19 (నిఘా న్యూస్): నేరేడుమెట్ డివిజన్ పరిధి యాప్రాల్ కింది బస్తిలోని ఎస్సి స్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించిన బ్యాగరి సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రామ్ చందర్ తో పాటు సూర్యకుమార్, బాబు బిఆర్ఎస్ నాయకులు ఎస్.రమేష్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు అభినవ్ ఐ కేర్ అండ్ లేజర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను బిఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

-పీర్జాదిగూడ, జనవరి 19 (నిఘా న్యూస్):

పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ సతీమణి మృతి

అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

భువనగిరి, జనవరి 19 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి పట్టణ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో యువనాయకుడు ఇల్యాస్ మొహమ్మద్,కుంభం కీర్తి రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ పీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో కంచు గడప వద్ద నున్న నందికి కుంబాభిషేకం

శ్రీకాళహస్తి, జనవరి 19 (నిఘా న్యూస్): దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన ద్వారం కంచుగడప వద్ద ఉన్న అధికార నంది కుంబాభిషేకం నిర్వహించారు. శనివారం కలిశపూజ పూర్ణాహుతి అధికార నంది అభిషేకాన్ని దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో అభిషేకం గురుకుల్ సురేష్ గురుకుల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్,ముఖ్య అర్చక ఎస్.ఎం.కె.శ్రీనివాస్ గురుకుల్, పౌరోహితుడు అర్థగిరి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చిల్కానగర్ లో ఘనంగా జష్ణ ఈ గార్వి ఉత్సవం

చిలుకానగర్, జనవరి 19 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్ లో ఎండి.మహమ్మద్, చిల్కానగర్ మైనారిటీ బ్రదర్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన జష్ణ ఈ గార్వి షరీఫ్ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. చిల్కానగర్ డివిజన్ బాలేందర్ షాప్ వద్ద నుండి మల్లికార్జున్ నగర్ దర్గా హజరత్ జిందాషా మదర్ వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, జగన్, బాలేందర్, శ్యామ్, ఎండి షఫీ, ఎండీ. హనీఫ్, ఎండీ గౌస్, ఎండీ బాబాతో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో మహిళలకు సముచిత గౌరవం

మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కెఎల్ఆర్

మహేశ్వరం, జనవరి 19 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన కందుల సమతను తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ హస్తం పార్టీ, సోనియాగాంధీ నాయకత్వంలో ఆడపడుచులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని కొనియాడారు. భవిష్యత్ లో మహిళలకు అధిక రిజర్వేషన్లు, పదవులు, ఉన్నత స్థానాల్లో అవకాశాలు వస్తాయని, వాటన్నింటినీ బాధ్యతతో అందిపుచ్చుకో వాలని పిలుపునిచ్చారు కిచ్చెన్న. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఎంతో నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు మహేశ్వరం నియోజక వర్గంలో మహిళా నాయకత్వం బలోపేతం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్, కార్పొరేషన్లల్లో అధిక సీట్లు కేటాయిస్తామని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 సిలెండర్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, పదవులపై ఎక్కువ ప్రచారం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు: పరమేశ్వర్ రెడ్డి

రామంతపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.రామంతాపూర్, పాత రామంతాపూర్, ఇందిరానగర్ కాలనీలలో జరుగుతున్న రేషన్ కార్డుల అర్హుల ఎంపిక సర్వేను ఆదివారం పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే వార్డు సమావేశాల్లో కొత్త వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఎండి తాఫీక్ ,సుర్వి మురళి గౌడ్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫిక్ ,గరిక సుధాకర్ ఉపేందర్ రెడ్డి,పూస సత్తయ్య. సత్యనారాయణ,బుక్క సురేష్,జలీల్ పాషా,లూకాస్ ముత్యాల బాబు,నామ్ రాజిరెడ్డి, జంగయ్య గూడమని విజయ్ భాస్కర్ గంగపుత్ర మీటు గౌడ్, శగా శ్రీధర్ సతీష్ గౌడ్ అరుణ్ సాయి,వినీత్ ,గొలుసుల స్వామి,వగల సందీప్ విజయ్. సతీ రెడ్డి నాగ మల్లయ్య బుల్లెట్ అశోక్ అంబికా ఇందిర సాయి యాదవ్ నయీమ్, తోట శంకర్, సచిన్. చింటూ, విశాల్, జాంగిర్, పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

శ్రీకాళహస్తి, జనవరి 19 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఏర్పేడు సమీపంలోని టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్లరాదని వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన రికార్డులు అనగా వాహన పర్మిట్, ఆర్.సి, ఎఫ్.సి, ఇన్సూరెన్స్, వాహనం నడిపే వారికి సరియైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రేణిగుంట నుండి నాయుడుపేట వరకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించబడి నందున ఆటో డ్రైవర్లు అప్రమత్తతతో వాహనాన్ని నడపాలని, గ్రామాల నుంచి జాతీయ రహదారి కలిసే దగ్గర జాగ్రత్త వహించాలని, అలాగే జాతీయ రహదారి వెంబడి వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా ఎడమవైపున ఉన్న లైన్లోనే వెళ్లాలని సర్వీసు రోడ్డు ఉన్న దగ్గర ఖచ్చితంగా సర్వీస్ రోడ్లో వెళ్లాలని తెలిపారు. ఈ జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యతిరేక మార్గంలో ప్రయాణించరాదని తెలిపారు. ఎవరైనా నియమ నిబంధనలు ఉల్లంఘించి సరైన రికార్డ్స్ లేకుండా వాహనాన్ని నడిపిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వైరాలో బోడేపూడి ఉచిత వైద్య శిబిరం

ప్రతి నెల మూడవ ఆదివారం సిపిఐ(ఎం) కార్యాలయంలో నిర్వహణ

వైరా, జనవరి 19 (నిఘా న్యూస్): బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని ఆదివారం 115వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 115 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం విక్రమ్ సింగ్, శ్రీకాంత్, ప్రశాంత్, పాషా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 115 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా హాజరు కావడం, వాలంటీర్లు నిబద్ధతతో పని చేయటం వల్ల విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హాజరైన కార్పొరేటర్ బండారు శ్రీవాణి

రామంతపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): రామంతాపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్-2025 ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొని ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఐక్యంతో ఉంటూ మరింత పురోభివృద్ధిని సాధించాలని ఆమె ఆకాంక్షించారు. సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలు పొందుతున్న రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా నిలిచి చట్టపరంగా పొందాల్సిన అవసరం ఉందన్నారు. కుల గణన కార్యక్రమం చేపట్టడం ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బీసీ లోని అన్ని కులాలు ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో దామాషా ప్రకారంగా రిజర్వేషన్ వచ్చేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దీటి మల్లయ్య, శంకరయ్య, శ్రీశైలం, రాజు పాల్, శ్రీనివాస్, మోహన్ విజయ్ కుమార్, ముదిరాజ్ బంధుమిత్రులు సభ్యులు పాల్గొన్నారు.

సైనిక్ పురిలోని ఎమ్మెల్యే నివాసంలో బండారి లక్ష్మారెడ్డిని ఆదివారం ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెట్ట కిషోర్, బాసపల్లి నిరంజన్ చారి, కడిగ శేఖర్ కలిసి తిరుపతి తిరుమల దేవస్థానం క్యాలెండర్, డైరీ ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

-ఉప్పల్, జనవరి 19 (నిఘా న్యూస్):

తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికునికి తీవ్ర గాయాలు

పరామర్శించిన రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య

వలిగొండ, జనవరి 19 (నిఘా న్యూస్): వలిగొండ మండలం గోకారం గ్రామంలో కల్లుగీత కార్మికుడు గ్రామ సొసైటీ అధ్యక్షుడు మద్దెల మారయ్య (58) వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి కింద పడడంతో అతని కాలు విరిగినది ఇతనని భువనగిరి ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. ఇతనికి ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కలెక్టర్ ఆఫీస్ నందు కల్లుగీత కార్మికుల ధర్నాను విజయవంతం చేయవలసిందిగా కల్లుగీత కార్మికులను కోరారు. కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు పలుసం స్వామి, తోరుపు నూరి శంకరయ్య, కొండూరు సత్తయ్య, కోరారు.

మృతుడి కుటుంబానికి చంద్రశేఖర్ సాయం

వలిగొండ, జనవరి 19 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ ఇటీవల రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో పోలీసు అక్రమ కేసుకు మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రాపోలు రమ్య (భర్త) నరేష్ కు 10 వేల రూపాయల సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మండల నాయకులు బచ్చు శ్రీనివాస్ రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి, అమనగంటి శివకుమార్, బుంగమంట్ల పెద్ద మహేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన వాగ్గేయకార వైభవం గాత్ర కచేరి

ఉప్పల్, జనవరి 19 (నిఘా న్యూస్): ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం రాధికా మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ రాజ్యలక్ష్మి శిష్య బృందం వాగ్గేయకార వైభవం గాత్ర కచేరీని నిర్వహించారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు వంటి వాగ్గేయకారుల సంకీర్తనలను ఆలపించారు.

ఈనెల 31న.. అంబర్ పేటలో మార్కండేయ జయంతి ఉత్సవాలు

అంబర్ పేట, జనవరి 19 (నిఘా న్యూస్): సేవా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈ నెల 31వ తేదీన శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ తెలిపారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, బాగ్ అంబర్ పేట్ పోచమ్మ బస్తీలో గణపతి హెూమాన్ని, మధ్యాహ్నంపల్లకి సేవను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి జవహర్ నగర్ వాసులు గత కొద్ది రోజులుగా మంజీరా వాటర్ వాల్ లీకేజీ తో ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. దీనితో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ వెంటనే స్పందించి జలమండలి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్య తీసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వాల్ ను కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి శనివారం ప్రారంభించారు.

-మల్కాజిగిరి, జనవరి 19 (నిఘా న్యూస్):

బిక్కవోలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బిక్కవోలు, జనవరి 19 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ఉన్నత పాఠశాలలో 1977-78 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 47 ఏళ్లకు ఆత్మీయంగా కలుసుకున్నారు. బిక్కవోలు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒకరినొకరు అరే ఒరే అంటూ పలకరించుకుంటూ తాము చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించి కార్యక్రమ ఏర్పాటుకు కృషి చేసిన తమ మిత్రులను అభినందించారు. అనంతరం ఆత్మీయ కలయికలో పాల్గొన్న పూర్వ విద్యార్థులంతా కుటుంబ సమేతంగా పిల్లా పాపలతో సందడి చేస్తూ ఉత్సాహంగా గడిపారు.

గుండె పోటుతో రైతు మృతి

మద్దూర్, జనవరి 19 (నిఘా న్యూస్): గుండె పోటుతో ఓ రైతు మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో జరిగింది. గ్రామస్తులు, కుటుంభ సభ్యులు, తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బంకుల అనంత్ రెడ్డి (60) గ్రామ సమీపంలో తనకున్న పొలంలో వేరు శనగ వేసి అమ్మేందుకు ఆర బెట్టాలని పొలం వద్దనే సిద్ధం చేస్తున్నాడు. గత వారం రోజులుగా రాత్రింబవళ్ళు కాపలా కాస్తు కొంత విక్రయించాడు. మిగిలిన పల్లి ధాన్యం శుద్ధి చేసేందుకు పొలానికి వెళ్లేందుకు తన భార్య అమృతమ్మ కు చెప్పాడు. మొఖం కడిగేందుకు బాత్ రూమ్ లోకి పోయిన ఆయన ఒక్కసారిగా తన భార్య చూస్తుండగానే కుప్ప కులాడు. సమీప ఇరుగు పొరుగు వారు మద్దూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. హార్ట్ ఏటాక్ తో అప్పటికే చని పోయినట్టు డాక్టరు చెప్పాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉండగా వారందిరికి పెళ్లిళ్లయ్యాయి. కాగా మంచి ఆరోగ్యంగా ఉండే వాడని మనసున్న మనిషిని కోల్పోయామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయ నిర్మాణానికి రూ భారీ విరాళం

రెడ్ మిక్స్ కాంక్రీట్ యాజమాన్యం బంటారం మహేష్ గౌడ్ దంపతులు

నందిగామ, జనవరి 19 (నిఘా న్యూస్): మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ధన కోట మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆదివారం గ్రామానికి సంబంధించిన బంటారం జయమ్మ సతయ్య గౌడ్ కుమారులు రెడీ మిక్స్ కాంక్రీట్ అండ్ ఎం.జి.డెవలపర్స్ యాజమాన్యం బంటారం దీపిక, మహేష్ గౌడ్, ఐ కాన్ డిజిటల్ మార్కెటింగ్ యాజమాన్యం బంటారం సాన్విక రాఘవేందర్ యజమాన్యం తమ వంతు సహాయంగా లక్ష నలబై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది వేల విలువైన కాంక్రీట్ ను భారీ విరాళం ఆదివారం అందజేసారు. అలాగే ధన కోట మైసమ్మ అమ్మ వారి పండగ కార్యక్రమంలో వచ్చే భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు.

విద్యుత్ షాక్ తో ఆవుల మృతి

చంద్రగిరి, జనవరి 19 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఆదెనపల్లి పంచాయతీ పులివర్తివారిపల్లిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పులివర్తివారి పల్లికి చెందిన రైతు ముని నాయుడు ఆవులు సమీప పొలంలో మేత మేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు మృతి చెందాయి.రైతు ముని నాయుడు, జయలక్ష్మి దంపతులు వీటిపై ఆధారపడి జీవనం సాగించేవారు. ప్రభుత్వమే సాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి.. కృష్ణార్జున యువ సైన్యం శ్రమదానం

శ్రీకాకుళం, జనవరి 19 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం వాణిజ్య కేంద్రం పూండి గోవిందపురం శ్మశాన వాటిక పునరుద్ధరణకు రంగంలోకి దిగిన యువత. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పిలుపు మేరకు కృష్ణార్జున యువ సైన్యం సభ్యులు ఆదివారం శ్రమదానం చేశారు. శ్మశానవాటిక పరిసర ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అడవిని తలపించే ముళ్ల పొదలను,అధ్వాన్నంగా రోడ్డుకు ఇరువైపులు ఉన్న పొదలను, కృష్ణార్జున సభ్యులు క్లీన్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈశ్వరరావు,రమణ మాట్లాడుతూ స్మశాన వాటికి వెళ్లడానికే వీలు లేకుండా ఉన్న ఇబ్బందుల నడుమ అంత్యక్రియలు నిర్వహించేందుకు మృతుల కుటుంబ సభ్యులు అవస్థలు పడేవారు అని, మా కృష్ణార్జున సభ్యులతో కలిసి జేసీబీతో పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి వ్యక్తికి అంతిమ వీడ్కోలు ఘనంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ స్మశానవాటికని

త్వరలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గణేష్, విఘ్నేష్, చంద్రయ్య,నాగు, చినబాబు, మొఖలింగం, అప్పారావు,కామేష్, అప్పలస్వామి, కృష్ణార్జున యువ సైన్యం సభ్యులు సారథి, ఈశ్వరరావు,క్రాంతి, మోహన్, వినోద్, తిరుపతి, బాలకృష్ణ, రమేష్, వెంకట్ రావు, కామేష్, వెంకటరావు, సింహాచలం, తిరుపతి,గోవింద తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 19 (నిఘా న్యూస్): గ్రామ అభివృద్ధిలో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన అనాజ్ పూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ (ఏపిఎల్) -10 బహుమతుల ప్రదానోత్సవం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరై ప్రథమ స్థానంలో గెలిచిన టిఎన్ జి టీమ్ , ద్వితీయ స్థానంలో నిలిచిన ఓం సాయి రామ్ టీమ్ లకు బహుమతులు మరియు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ బహుమతి స్పాన్సర్స్ తాటిపల్లి విష్ణు గౌడ్, ఎర్కలి బాలకృష్ణ గౌడ్,బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ కండేగాని మహేందర్, కండేగాని చంద్రబాబు, గ్రౌండ్ క్లినింగ్

స్పాన్సర్ యెర్పుల భాను మరియు స్పాన్సర్స్ గుర్జని మురళీ గౌడ్, యెర్పుల సమయ్య, వెంకట్ రెడ్డి, సురేష్, టీమ్ స్పాన్సర్స్ మహేందర్, కరుణాకర్ రెడ్డి, వంశీ, నవీన్ గౌడ్, శంకర్, వినోద్ తో పాటు ఏపీఎల్ లీగ్ -10 నిర్వాహకులు మహేష్, హరికృష్ణ, సురేష్, సోనూ, సన్నీ, నరేష్, క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం



చిలుకానగర్, జనవరి 19 (నిఘా న్యూస్): శ్రీ అభయాంజనేయ ఆలయ నూతన కమిటీ సభ్యులను చిలుకా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అభయాంజనేయ స్వామి ఆలయానికి దేవాదాయ శాఖ ద్వారా నియమింపబడ్డ సభ్యులు బిక్కుమళ్ళ అంజయ్య గుప్తా, ఈగ ఆంజనేయులు, లక్ష్మా రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, అమరేశ్వరి, బుసం రఘునాథ్ మదన్ గౌడ్ ఏడ్ల అంజయ్య దర్మేందర్ నాయక్ లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిలుకా నగర్ డివిజన్‌కు ఇద్దరు సభ్యులను నియమితుల య్యేందుకు కృషి చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి నల్లవెల్లి మహేందర్ కృతజ్ఞతలు తెలియజేసి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ మేరు సంఘం అధ్యక్షులు వెన్ను రమేష్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, ఒర్సు పెంటయ్య, చిలుకా నగర్ డివిజన్ ఇంచార్జి ఆగంరెడ్డి సుశీలమ్మ, దండుగుల శంకర్ సుబ్బా రావు, జగదీష్, తూర్పటి జంగయ్య, పస్తం శ్రవణ్ కుమార్ గందమళ్ళ జాంగిర్ శోభా రెడ్డి బండారు జ్యోతి రమ పి.భాగ్యలక్ష్మి జె,రేణుక సి.భాగ్యలక్ష్మి బాల్చందర్ సురేందర్ కుమార్ ఒర్సు రాజు, యాదయ్య యాదవ్, ఆలయ అర్చకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాధవ సేవా సమితి ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్, జనవరి 19 (నిఘా న్యూస్): మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లోని హనుమాన్ నగర్, వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయా ప్రాంతంలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఉచిత వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఇట్టి శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు, డాక్టర్ ఎల్. శేషశైలజ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే జనరల్ ఫిజీషియన్ స్వాతి, పిల్లల వైద్య నిపుణులు కే. సప్త ఋషి, డాక్టర్ లికిత ఎం. ఎస్ ఈ న్ టీ, ఆస్మా బేగం తోట ప్రమోద్ ,చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్, అస్మా అంజుమన్ లతోపాటు డాక్టర్ల సహాయక బృందం కూడా ఈ క్యాంప్ లో వైద్య సేవలు అందించారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికరము ద్వారా వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారందరికీ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్.శేషా శైలజ మాట్లాడారు. ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యుల సలహాలు సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఇంటి పరిసరాలతో పాటు బస్తీ ప్రాంతాన్ని పరిశుభ్రంగా

ఉంచుకోవాలన్నారు. ఈ శిబిరంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాధ్యులుడాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు , దావులూరి మురళీధర్, మాధవ సేవ సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి జి.మహేశ్వర్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో అనర్హుల ఎంపికను అడ్డుకుంటాం

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, జనవరి 19 (నిఘా న్యూస్): బోనకల్ మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు.మండలంలోని కలకోట గ్రామంలో సిపిఐ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యంగల ఆనందరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాలలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభల ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని,అటుగా ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు.గ్రామ సభలలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలే తప్ప, గ్రామ కాంగ్రెస్ కమిటీల వ్యవహరించకూడదని హితవు

పలికారు.గతంలో పంట నష్టపరిహారంలో పెద్ద ఎత్తున అధికారులు అవినీతికి, తావిచ్చారని, దీనిపై సిపిఐ అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రానున్న రోజుల్లో పేదల పక్షాన ప్రజా పోరాటాలు రూపొందించి, పేదలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యంగల ఏలేష్,మాతంగి శ్రీనివాసరావు,మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బలుగూరి అచ్చయ్య,వెంకటమ్మ, చావా రామకృష్ణ,వసంత, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

భవాని నగర్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నాచారం, జనవరి 19 (నిఘా న్యూస్): భవాని నగర్ కమ్యూనిటీ హాల్ నందు భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కార్యదర్శి కంచర్ల మధుసూదన్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులందరూ హాజరైనారు. ఈ కార్యక్రమంలో రాగిరి మోహన్ రెడ్డి కాలనీలో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ రోడ్లు అభివృద్ధి కోసం దోమల నివారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు శాసనసభ్యులు లక్ష్మారెడ్డి స్పందిస్తూ రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వినోద, హరినాథ్ రెడ్డి, భవాని, అశోక్, భాస్కరాచార్యులు, రాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ చారి, శ్రీధర్ రెడ్డి, నవీన్ గౌడ్, నల్లగొండ భూపాల్ రెడ్డి, వీర ప్రతాపరెడ్డి, టి.రామచందర్, హనుమంత రెడ్డి, పిసి చారి, రాములు వెంకటేష్, ఏ పాండురంగం, భాస్కర్ రెడ్డి, టెలిఫోన్ రమేష్, సురేందర్, జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, టి.రాజా, బాబు మొదలైన సభ్యులు పాల్గొన్నారు.

నాచారంలో 100 డప్పులతో ఎమ్మార్పీఎస్ ఊరేగింపు

నాచారం, జనవరి 19 (నిఘా న్యూస్): మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాని చేపట్టిన సందర్భంగా నాచారం డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ సంఘం నాయకులు నాచారం డివిజన్ లో డప్పుల దరువుతో వాడవాడల్లో వారికి మద్దతును ప్రకటించారు. 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం మాదిగల హక్కు ఏబిసిడి వర్గీకరణ సామాజిక ఉద్యమాలతో పోరాటం చేసి ఎట్టకేలకు సుప్రీంకోర్టు తీర్పును ప్రకటించింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల హక్కుల సాధనకై వర్గీకరణ మద్దతు ప్రకటించి మాదికలకు న్యాయం చేయాలని సహకారం అందించాలని నాచారం డివిజన్లో మాదిగ కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 100 డప్పులతో ర్యాలీ నిర్వహించారు. డివిజన్లో పర్యటించి వారి నిరసనను తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలు మాదిగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాలాపూర్ కురుమ సంఘ నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా ఇక్కి సత్యనారాయణ

బాలాపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): బాలాపూర్ మండల కురుమ సంఘ సర్వసభ్య సమావేశం సత్యనారాయణ కురుమ అధ్యక్షతన రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు సదానందం కురుమ, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘ అధ్యక్షులు సిద్దాల దశరథం కురుమ సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శంకర్, మల్లేష్, సత్యనారాయణ, శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్, కార్యదర్శులుగా రమేష్, బాబు, శ్రీనివాస్, ప్రభాకర్, పూర్ణచందర్, కోశాధికారిగా జగదీష్, సలహాదారులుగా ఐలయ్య, పెద్దయ్య, సత్తయ్య,బాబు, బీరప్ప, శ్రీనివాస్, కొమరేష్, కార్యవర్గ సభ్యులుగా శ్రీశైలం, బాబు, లక్ష్మయ్య, మహేందర్, బిక్షపతి, మహేందర్, జయపాల్, మురళి లను ఎన్నుకొన్నారు. నూతన కార్యవర్గం కురుమల అభివృద్ధి కోసం అందరి సలహాలు తీసుకొని పనిచేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె పనులు ప్రారంభం

వరంగల్, జనవరి 19 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని 44వ డివిజన్ కడిపికొండ గ్రామం రాజీవ్ గృహ కల్ప ఇందిరమ్మ కాలనీ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె పనులను ప్రారంభించిన స్వామి, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ సయ్యద్ రజాలి హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మహిళలకు యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు అలాగే ఇందిరమ్మ కాలనీలో తెల్ల రేషన్ కార్డులు లేని వారికి రేపటినుండి దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ శ్రీనివాస రెడ్డి గంగుల రమేష్ కట్కూరి కాలనీ పెద్దలు కర్ణాకర్ నాగేష్ నర్మెట వెంకట్ రమణ గౌడ్ సదానందం గౌడ్ గున్న తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతులు

సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

తాండూరు, జనవరి 19 (నిఘా న్యూస్): బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గత కొన్ని రోజుల నుండి క్రికెట్ ఆటల పోటీలు కొనసాగాయి. అయితే ఫైనల్ పోటీలలో తాండూర్ సిటిజన్ క్రికెట్ జట్టు, బషీరాబాద్ బాజీగర్ క్రికెట్ జట్టు తలపడగా బషీరాబాద్ బాజిగర్ క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ శంకర్ హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

దళిత మహిళ భూమి కబ్జా

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మద్దెల సీత

అనంతగిరి, జనవరి 19 (నిఘా న్యూస్): తండ్రి నుంచి వచ్చిన భూమిని కబ్జా చేసిన వ్యక్తుల నుండి తిరిగి తనకు అప్పగించాలని ఓ దళిత మహిళ కలెక్టర్ ను వినతిపత్రం ద్వారా వేడుకుంది. వివరాలకు వెళితే మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన మద్దెల సీతకు తన తండ్రి దోమల అచ్చయ్య 30 ఏళ్ల క్రితం చనిపోగా తదనంతరం తనపై వారసత్వంగా ఎకరం 18 గుంటల భూమిని పట్టా చేయడం జరిగిందన్నారు. తన తండ్రి బ్రతికుండగా రాష్ట్ర ప్రభుత్వం సీలింగ్ పట్టా ద్వారా తనకు భూమిని అప్పగించినప్పటికీ గ్రామానికి చెందిన అగ్రకుల కుటుంబం తన తండ్రిని బెదిరింపులకు పాల్పడి సేద్యంకు అనుకూలంగా ఉన్న భూమిని కబ్జా చేసి వేరే భూమి తన తండ్రికి అప్పగించారని ఈ భూమిని తనకు తిరిగి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. దళితులపై ఇలాంటి దౌర్జన్యాలకి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

గట్టు మైసమ్మ సేవలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఘట్ కేసర్, జనవరి 19 (నిఘా న్యూస్): ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతరలో పాల్గొని మైసమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఘాట్ కేసర్ గ్రామ దేవత అయిన గట్టు మైసమ్మ తల్లిని జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయనతోపాటు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని యాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, మేడ్చల్ బి.బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయ అధ్యక్షుడిగా నరసింహ

ఘట్ కేసర్, జనవరి 19 (నిఘా న్యూస్): నారపల్లి కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా అబ్బవతిని నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి గ్రామంలో గ్రామస్తులు ఆదివారం కట్ట మైసమ్మ ఆలయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీ వేసి ఆలయ నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా పలువురు గ్రామ పెద్దలు సమావేశంలో చర్చించారు. ఆలయ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబ్బవతి నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉపాధ్యక్షులుగా శుద్ధపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ లక్ష్మణ్ నాయక్, కోశాధికారిగా మందాడి నరేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా మీసాల సురేష్, ఆర్గనైజర్ గా కిరణ్ కుమార్ రెడ్డి, గుడారపు శ్రీకాంత్, శుద్ధపల్లి నరసింహ లను ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా నారపల్లి గ్రామంలో ఉన్న నలుగురు కౌన్సిలర్లను, గ్రామ పెద్దలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అబ్బావతి నరసింహ మాట్లాడుతూ ఆలయ నిర్మాణము, ఆలయ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

పర్యాటక కేంద్రంగా ఎర్రుపాలెం.. పర్యాటక రంగంతో యువతకు ఉపాధి

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఉప ముఖ్యమంత్రి

ఎర్రుపాలెం, జనవరి 19 (నిఘా న్యూస్): ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెంలో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రెండు ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులు రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహశిల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చౌకి మఠం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

వీరశైవులు ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి

సదాశివపేట, జనవరి 19 (నిఘా న్యూస్): సదాశివపేట పట్టణంలో చౌకీమఠో వీరశైవులు ధర్మ పరిరక్షణ కోసో కృషి చేయాలని షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య తెలిపారుఆదివారం చౌకి మఠం మహా స్వామి వారి ఆశీస్సులతో వైభవంగా జరిగింది. వీరశైవుల సంఘం పట్టణ అధ్యక్షులుగా చీల మల్లన్న ప్రధాన కార్యదర్శిగా పిల్లోడి విశ్వనాథం కోశాధికారిగా పులుమామిడి వీరేశం, గౌరవ అధ్యక్షులుగా బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా కొవ్వూరి విజయ్ కుమార్ ఎన్నుకున్నారు. గంటల బసవరాజ్ కార్యవర్గ సభ్యులచే పూజ గురువర్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శరస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి వారు మాట్లాడుతూ వీరశైవ ధర్మం చాలా ప్రాచీన మైనటువంటిది అత్యంత పవిత్రమైనటువంటిది గురు పరంపరలో వీరశైవ ధర్మాన్ని మనందరం ఆచరించాలని సూచించారు. ధర్మ ప్రచారం ముందు తరాలకు ప్రభోదించాల న్నారు. ధర్మాన్ని ఆపాదించే బాధ్యత వీర శైవులపై ఉందని తెలిపారు. సమాజం సభ్యులందరికీ గురువర్యులు మంగళ ఆశీస్సులు. తెలియజేశారు. అనంతరం వీరశైవ సమాజం అధ్యక్షులు చిల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడే విశ్వనాథం మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలంలో మాకు అందజేసినటువంటి బాధ్యతలను మేము విశ్వసించకుండా సమాజ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద మఠం లింగానంద స్వామి, జంగమ మహేశ్వరులు, జిల్లా వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ఎడ్ల బజార్ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాష్, రాచన్న చౌకీ మఠం కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

ప్రతాప సింగారంలో సీసీ కెమెరాల ఏర్పాటు

మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది

ఘట్ కేసర్, జనవరి 19 (నిఘా న్యూస్): సొంత నిధులతో స్వగ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగార గ్రామంలో నివాసముంటున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి స్వగ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని దూరదృష్టితో ఆదివారం నాడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా స్వగ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో సొంత నిధులతో దాదాపు 50 నుండి ,60 వేల రూపాయలతో ప్రతాప సింగారం గ్రామంలో ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలపై దృష్టి సారించండి

గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్

కరీంనగర్, జనవరి 19 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది. అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు. అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్న సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకులంతో పాటు, ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

కేంద్ర మంత్రిని కలిసిన రజక సంఘం నేత రాజేశ్వరి

ధోబి పదం వాడకూడదని వినతిపత్రం

హైదరాబాద్, జనవరి 19 (నిఘా న్యూస్): తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన తెలంగాణ రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ మల్లేశ్వరపు రాజేశ్వరి. ఈ కార్యక్రమంలో భాగంగా దోబీ పదం వద్దు అనే విషయంలో తమ వాదాన్ని వినిపించడం కోసం కిషన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో రానున్న సమస్యలపై కిషన్ రెడ్డికి వివరించారు. పాట్నా హైకోర్టు సంబంధించి సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన వ్యాఖ్యానానికి సంబంధించినా వివరాలను మంత్రికి తెలిపారు. దానికి సంబంధించిన వివరాలు కిషన్ రెడ్డికి అందజేశారు. దోబి అనే పదం తెలుగు రాష్ట్రాలలో అస్తిరత్వానికి దారితీస్తుంది. ఇక్కడ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ వృత్తి విషయాలలో అన్యాయ మైపోతారని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వలసలు పెరిగి స్థానికంగా ఉన్నటువంటి రజకులకి అన్యాయం జరిగే పరిస్థితి ఉంది అనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొని రావటం జరిగింది. స్థానికులు స్థానికేతరుల ఉద్యమం మళ్లీ రజకుల మధ్య చూడాల్సి వస్తుందని విషయాన్ని కిషన్ రెడ్డికి వివరించన రజక సంఘం నేత రాజేశ్వరి.

వైభవంగా ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర

- తెల్లవారు జాము నుండే అమ్మవారికి బోనాల సమర్పణ
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- బైండ్ల పూజారుల దండకాలతో మేల్కొన్న అమ్మవారు

ఘట్ కేసర్, జనవరి 19 (నిఘా న్యూస్): ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతరంటే పట్టణ నలుమూలల భక్తజనులకు కనుల పండుగగా నిలుస్తుంది. ప్రతి ఏటా జరిగే ఈ జాతరను శనివారం మొదలై ఆదివారము తెల్లవారుజాము వరకు బైండ్ల భవనీయ పూజారులతో పాటు వివిధ పనిబాటలోల్ల పూజ కార్యక్రమాలు పూర్తయిపోతాయి. ఆ తరువాత అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆ తరువాత అమ్మవారికి మొక్కులను బోనాల రూపంలో కట్న కానుకల రూపంలో అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ కన్నుల పండుగగా జాతరను జరుపుకుంటారు. ఘట్కేసర్ వాసులే కాకుండా ఘట్కేసర్ ఉమ్మడి మండలం గ్రామాల ప్రజలందరూ అమ్మవారి దర్శనానికి తెల్లవారు జామునుండే బారులు తీరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు చామకూర బద్రారెడ్డి, మజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ ముల్లి పావని యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు బండారి శ్రీనివాస్ గౌడ్, బండారి అంజి గౌడ్, కొమ్మిడి అనురాధా, రాఘవరెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్లు గొంగళ్ల మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, బాలగోని వెంకటేష్ గౌడ్, నెట్టు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు గొంగళ్ళ బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన నేతలు

మధిర, జనవరి 19 (నిఘా న్యూస్): మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన బంక గోపీనాథ్ తిరుపతమ్మ దంపతులకు గతేడాది ఆగస్టు 14న పండంటి బాబు పుట్టాడు తమ కుమారుడికి లియోన్ విలియం అనే పేరును ఖరారు చేశారు. తాజాగా ఆదివారం అన్నప్రాసన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ చావా వేణు, యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయితం ప్రసాదరావు హాజరై లియోన్ విలయం ను ఆశీర్వదించారు. అంతకుముందు అన్నప్రాసన కార్యక్రమం సందర్భంగా బాబుకి తల్లిదండ్రులు పాయసం తినిపిస్తుంటే అది చూసిన కుటుంబ సభ్యులు ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో పుట్ల రాంబాబు, పగిడిపల్లి డేవిడ్, మాధవరావు, వెంకటరమణ, దోర్నాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిసిన బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ దంపతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్, గోవింద్ అర్జున్, రమేష్ ముదిరాజ్, వెంకటరమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

-అంబర్ పేట్, జనవరి 19 (నిఘా న్యూస్):

కమీషన్లకు ఆశపడకుండా వార్డును అభివృద్ధి చేశాను

మేడ్చల్ మున్సిపాలిటీ

వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కు సన్మానం

మేడ్చల్, జనవరి 19 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటీ 19 వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కు ఘన సన్మానం చేశారు. 19వ వార్డులోని ఎస్ ఎస్ జి పాఠశాలలో వార్డు ప్రజల ఆధ్వర్యంలో చీర్ల రమేష్ కు సన్మాన సభను ఏర్పాటు చేశారు.సన్మాన సభకు హాజరైన వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కు వార్డు లోని పలు కాలనీల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ దంపతులను పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని పలు కాలనీల ప్రజలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తూ, వార్డులోని ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉన్నటువంటి వ్యక్తి తమ కౌన్సిలర్ గా ఎన్నికై మేడ్చల్ మున్సిపల్ వైస్



చైర్మన్ గా ఎన్నుకున్నప్పుడు ఎంతో గర్వంగా అనుభూతి చెందామని వార్డు ప్రజలు తెలిపారు. తమ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా ఈ ఐదేళ్ల కాలంలో తీర్చిదిద్దారని అన్నారు. 19వ వార్డు మేడ్చల్ పట్టణానికి ఆదర్శంగా తీర్చిదిద్దడం తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. వార్డు పరిధిలోని కాలనీలలో విశాలమైన రోడ్లు, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణం ఉండేలా పని చేశారని తెలిపారు. 19వ వార్డు ప్రజలను ఒక ఉమ్మడి కుటుంబంగా ఆయన చూస్తూ తన కుటుంబ సభ్యులు లాగ వార్డు ప్రజలతో ఉండేవారని, అలాంటి వ్యక్తి పదవి కాలం ముగియడం తమకు చాలా బాధాకరంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. వచ్చే ఎన్నికల్లో మరలా వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ చీర్ల రమేష్ మాట్లాడుతూ ముందుగా తన వార్డు సభ్యుల సన్మానాన్ని స్వీకరిస్తూ వార్డు ప్రజలందరికీ తన పదవి ఉన్నా లేకున్నా అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజాసేవ లక్ష్యంగా తాను ముందుకు సాగాలని ఏ ఒక్కరోజు కూడా కమిషన్లకు ఆశ పడకుండా అవినీతికి తాము లేకుండా వార్డు అభివృద్ధికై పనిచేశానని చెప్పుకొచ్చారు. ఇంతటి వార్డు ప్రజల ఆదరాభిమానాలు తనకు దక్కడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జెకేసిటి వాలిబాల్ టోర్నీ విజేతగా వేగితోట జట్టు

చింతూరు, జనవరి 19 (నిఘా న్యూస్): అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో క్రీడలను ప్రోత్సాహించాలి క్రీడలలలో గ్రామీణ యువకులు రాణించాలి. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యుద్దేశంతో ఏజెన్సీలో యువతను ప్రోత్సహిస్తూ జమాల్ ఖాన్ చారిటీబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సహాయ సహకారలు అందిస్తూన్న చైర్మన్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలలో భాగంగా చింతూరు సంతపాకల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో డివిజన్ నుండి 28 జట్లు పాల్గొనగా ప్రథమ స్థానంలో వేగితోట,ద్వితీయ స్థానం చొప్పల్లి టీమ్ లు విజేతలగా నిలిచాయి. ఎంతో హోరా హోరిగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి సెట్ ను వేగితోట 25 చొపల్లి 23 రెండో సెట్ అంతే హోరా హోరిగా చివరివరకు పోరాడుతు ఆడిన వేగితోట-చొప్పల్లి మధ్య ఉత్కంట భరింతంగా సాగిన రెండో సెట్ ను 30-28 తేడాతో వేగితోట కైవసం చేసుకుని ట్రోఫీ విజేతగా నిలిచింది. ఫైనల్ కు చేరుకుని విజేతలగా, రన్నర్ టీమ్ లకు జమాల్ ఖాన్ అభినందనలు తెలిపారు.

గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక

తహశిల్దార్ రాళ్లబండి రాంబాబు

మధిర, జనవరి 19 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహశిల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. ఆదివారం తహశిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 23 వరకు మున్సిపాలిటీలో వార్డుల వారీగా,మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలో నిర్వహించి లబ్ధిదారులను ఎంపీక చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ అనే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అన్నారు.కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1190 మందికి,మున్సిపాలిటీలో 756 మందికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా పంట చేసిన రైతులకు రెండు విడతల్లో సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో మొత్తం 40 వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది ఎకరాల పంట ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండీ, 2023 - 24 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన

కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల వ్యయసాయ అధికారి దీక్షిత్ పాల్గొన్నారు.

అంబర్ పేట బాపు నగర్ చౌరస్తా సమీపంలో కొత్తగా సీసీ రోడ్డును ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి అధికారులు అక్కడ పెద్ద ఎత్తున పేరుకుపోయిన మట్టిని తరలించడంలో జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 ఇంజనీరింగ్ విభాగం అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ ను అడగాలని దురుసుగా సమాధానమిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

-అంబర్ పేట, జనవరి 19 (నిఘా న్యూస్):

యాదవ చైతన్య సదస్సులో క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్, జనవరి 19 (నిఘా న్యూస్): కరీంనగర్ జిల్లా లోని మానకొండూరు మండలంలో కరీంనగర్ జిల్లా యాదవ సొసైటీ ఆధ్వర్యంలో యాదవ చైతన్య సదస్సు సమావేశం నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ హాజరై తను మాట్లాడుతు యాదవులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మండలంలో రాజకీయ ఉత్సవం ఉన్న యాదవ సోదరులు ముందుకు రావాలి, ఎన్నికల బరిలో నిలిచిన యాదవులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అందరు కలిసి సహకరించు కోవాలని వారికి మద్దతు తెలిపి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు, అలాగే మండలంలోని సహకార సంఘాల అధ్యక్షులు సహకార సంఘాల అభివృద్ధికై కృషి చేయాలని కోరారు. మండల యాదవ యువత అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనందరం ఐక్యతతో అభివృద్ధిని సాధించుకోవాలని హక్కుల కోసం పోరాడి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు, అనంతరం కరీంనగర్ జిల్లా యాదవ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి సందబోయిన ప్రసాద్ యాదవ్, లీగల్ అడ్వైజర్ జంగా శ్రీనివాస్ యాదవ్,మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు జిట్టి

కొమురెల్లి యాదవ్, చేంజర్ల మాజీ ఎంపిటిసి గడ్డి గణేష్ యాదవ్, గంగిపల్లి యాదవ సంఘం అధ్యక్షులు పరుశురామ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, లక్ష్మిపూర్ అధ్యక్షులు చుక్క రాజమల్లు, వన్నారం అధ్యక్షులు బనుక తిరుపతి యాదవ్, కాదరగూడెం అధ్యక్షులు రమేష్ యాదవ్, ఈదుల గటేపల్లి అధ్యక్షులు సగెం,మల్లయ్య యాదవ్, శ్రీనివాస నగర్ అధ్యక్షులు కొము మోహన్ యాదవ్, గట్టుదుదేనపల్లి అధ్యక్షులు శీలం రామయ్య యాదవ్ పాల్గొన్నారు.

గంగా నదిలో పడవ బోల్తా.. ముగ్గురు మృతి, నలుగురు గల్లంతు

పాట్నా, జనవరి 19 (నిఘా న్యూస్): గంగా నదిలో పడవ బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారు. రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం 17 మందితో కూడిన పడవ అమ్దాబాద్ ప్రాంతంలోని గోలాఘాట్ సమీపంలో గంగా నదిలో బోల్తా పడి మునిగింది. అప్రమత్తమైన కొందరు ఈదుకుంటూ నది ఒడ్డుకు చేరుకున్నారు. కాగా, పడవ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. నదిలో పడిన పది మందిని రక్షించారు. ఈ సంఘటనలో ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు మృతులను 60 ఏళ్ల పవన్ కుమార్, 70 ఏళ్ల సుధీర్ మండల్‌గా గుర్తించినట్లు చెప్పారు. మరణించిన మరో వ్యక్తిని ఇంకా గుర్తించలేదన్నారు. మరోవైపు పడవ బోల్తాపడిన ఘటనలో నలుగురు వ్యక్తులు గంగా నదిలో గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వారి కోసం సహాయక, గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పడవలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్లనే బోల్తా పడి మునిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. పడవ ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మనేష్ కుమార్ మీనా వెల్లడించారు.

కార్యకర్తలను సమున్నత స్థానానికి చేర్చే పార్టీ బిజెపి

బిజెపి మండల అధ్యక్షుడు అర్జున్ కు సన్మానం

వరంగల్, జనవరి 19 (నిఘా న్యూస్): వరంగల్ తూర్పు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఖిలా వరంగల్ మండల అధ్యక్షుని గా తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ను రంగశాయిపేట బీజేపీ బృందం ఆదివారం సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ధాంతాలకు విలువలకు కట్టుబడిన పార్టీ బిజెపి, సాధారణ కార్యకర్తను సమున్నత స్థానానికి చేర్చే పార్టీ బిజెపి, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, తెలంగాణలో బీజేపీ 45 లక్షల సభ్యత్వాలతో నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలతో అనూహ్య స్పందన వచ్చిందని, బీజేపీ సిద్ధాంతానికి జేజేలు పలికే సైనికులు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీని నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు శ్రీరామోజు మోహనాచారి డివిజన్ నాయకులు బక్కి రంజిత్, అర్ కార్తీక్, చాపల నాగరాజు, దారబోయిన అనిల్, ముత్తినేని విజయ్ చందర్ దుబ్యాల అశోక్, క్యాతం రంజిత్, బోయిని రంజిత్ ఇమ్మడిశేట్టి కిషన్, గాదె రాకేష్ గుండు రాజు చందు మునుపటి రాజు నాకేర్తి తిరుపతి బోరిశెట్టి రాజేష్ రంజిత్ ఆకుతోట రాజేష్ ఆకుతోట అజయ్ గరిగె రాజేష్ కన్నె రంజిత్ చాపల సుదీర్ వినీత్ ఇంద్రసేనా తదితరులు పాల్గొనడం జరిగింది.

నారాయణ వర్ధంతి సభలో ప్రముఖుల నివాళులు

డోర్నకల్, జనవరి 19 (నిఘా న్యూస్): బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ హరిజన గిరిజన కు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలాలు ఇల్లు నిర్మించిన మహనీయుడు వంకాయల పాటి నారాయణ మృతి చెందటం బాధాకరమని మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్ అన్నారు. ఆదివారం మండలంలోని బూర్గుపాడు గ్రామంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ వంకాయలపాటి నారాయణ ప్రజా సేవే సంకల్పంగా చిన్ననాటి నుండి గ్రామ పెద్దగా ప్రజలకు అండగా నిలుస్తూ 1983లో ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీల సభ్యుడిగా ఉప సర్పంచ్ గా గ్రామ ప్రజలకు అండగా నిలుస్తూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన గ్రామ ప్రజలకు అండగా నిలిచి ప్రజల మనుగడలు పొందిన మహనీయుడు, ఇంటి స్థలం ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఇంటి నిర్మాణం చేయిస్తూ గ్రామంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ గత సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాప సభలో ఉయ్యాలవాడ మాజీ ఉపసర్పంచ్ తాళ్లూరి రామయ్య, వంకాయలపాటి రామారావు, మాజీ ఉపసర్పంచ్ దబ్బా శ్రీను, పిట్టల సర్వేశ్ ఎడమ కంటి రవి,అందగాని శ్రీనివాస్, అనంత రెడ్డి, నీలం కృష్ణ, చిట్టూరి రామయ్య,

సురేష్ సైదులు, కొత్త ఉపేందర్. నందిగామ శేషి రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఇస్లావత్ అనిల్ రామ్లాల్, భూక్య రవి, వేల్పుల సందీప్, భారీ పిచ్చయ్య, సోమనబోయిన వెంకన్న, బాసాని నాగేశ్వరరావు, నజీర్. నందిగామ అనిల్, సీతారామరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శివకుమార్ హత్య కేసులో ముద్దాయికి రిమాండ్

పలమనేరు, జనవరి 19 (నిఘా న్యూస్): పలమనేరు రూరల్ మండలం పెంగర కుంట గ్రామపంచాయతీ ముసలమడుగు గ్రామానికి చెందిన దళిత నేత శివకుమార్ ను హత్య చేసిన ఘటనలో పలమనేరు పట్టణంలోని మైనార్టీ కులానికి చెందిన సయ్యద్ సమీర్ (30) బంగారుపాలెం మండలం మొగిలి వెంకటగిరి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పలమనేరు డి.ఎస్.పి డి. ప్రభాకర్ ఆయన సిబ్బంది హత్య కేసులో అరెస్టు చేశారు. ఈ విషయంపై మీడియా సమావేశం పలమనేరు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ భార్య ఉషారాణితో సయ్యద్ సమీర్ అక్రమసంబంధం పెట్టుకుని పక్క ప్లాన్ తో శివకుమార్ అడ్డు వస్తున్నాడని, శివకుమార్ తో మంచిగా మాట్లాడి ఇక మీదట ఉషా రాణితో మాట్లాడను అని చెప్పి శివకుమార్ కు మందు తాగించి పలమనేరు పట్టణం సమీపం బెంగుళూరు రోడ్డులో హెచ్ పి, పెట్రోల్ బంక్ వెనుక నిర్మానుష్యం ఉన్న ప్రదేశంలో శివకుమార్ ను పథకం ప్రకారం హత్య చేశాడని తెలిపారు. కావున సయ్యద్ సమీర్ ను హత్య చేసినందుకు పలు సెక్షన్ల కింద కేసులు బుక్ చేసి ముద్దాయిని రిమాండ్ కు పంపిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డి,ప్రభాకర్, సిఐ, నరసింహా రాజు పలమనేరు అర్బన్ ఎస్,ఐ,స్వర్ణతేజ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వారం రోజుల్లో ముగుస్తున్న పదవి.. శంకుస్థాపనలు చేస్తున్న మేయర్

- శంకుస్థాపనలకు నిధులు ఎక్కడి నుంచి తెచ్చారో మేయర్ చెప్పాలి
- సంవత్సరాలు గడుస్తున్నా పెండింగ్ పనులను పూర్తి చేయలేని మేయర్
- తన హయాంలో జరిగిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలి: సిపిఐ

కరీంనగర్. జనవరి 19 (నిఘా న్యూస్): కరీంనగర్ నగరంలో పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపనలు చేస్తన్నా మేయర్ సునీల్ రావుకి ఎక్కడి నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని సిపిఐ నగర కార్యదర్శికసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు సంయుక్త ప్రకటనలో మేయర్ ను ప్రశ్నించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం సమయం వారం రోజులు మాత్రమే ఉందనే ఉద్దేశంతో మేయర్ సునీల్ రావు పలు డివిజన్లలో విచ్చలవిడిగా శంకుస్థాపనలు చేస్తున్నారని వీటికి ఎక్కడి నుంచి నిధులు తెచ్చి పెడతారని ప్రజలను ఓట్ల కోసం తమ వైపు తిప్పించుకోవడానికి తప్ప ఈ పనులన్నీ

నత్త నడక సాగుతాయని విమర్శించారు. గత రెండు సంవత్సరాల క్రితమే శంకుస్థాపనలై చాలా వీధుల్లో రోడ్లు, డ్రైనేజీలు మధ్యలోనే నిలిచిపోయాయని వాటిని చేపించే శక్తి లేని పాలకవర్గ సభ్యులు ఇప్పుడు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని 60 డివిజన్లో చాలా మట్టుకు శాసనసభ ఎన్నికల ముందు కొబ్బరికాయలు కొట్టి పెండింగ్లో పెట్టివాటిని వదిలేసారని ఏ ఒక్క పని కూడా ముందుకు సాగలేదని చాలా రోడ్లు తవ్వి వదిలి వేయడం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వాటిని చేపించడం చేతగాని నాయకులు మళ్లీ చెప్పుకోవడానికి తప్ప ప్రజలకు ఉపయోగపడేది ఏమి లేదని వారు అన్నారు. గత సంవత్సర కాలంకు పైగా చాలా పనులు మధ్యలోనే నత్తనడకన సాగి ఆగిపోయాయని పదవీకాలం పూర్తవు తుందనే ఆతృతతో త్వర త్వరగా అన్ని డివిజన్లో తిరుగుతూ శంకుస్థాపన చేయడం విచిత్రంగా ఉందన్నారు. వారు చేసే శంకుస్థాపనలు అన్ని మున్సిపల్ పాలకవర్గం అనుమతి పొందినవా లేవాఅనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని వాటిని బహిర్గత పరచాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు ఓట్ల కోసం ఈ శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప ఏ పని ముందుకు జరిగే అవకాశం లేదని పేర్కొన్నారు. మేయర్ కి పలుమార్లు పలు సమస్యలపై విన్నవించిన గత రెండు సంవత్సరాల నుంచి ఏ ఒక్క పనిని కూడా చెయ్యలేదని అలాంటిది ఇప్పుడెలా అసాధ్యమైద్దని వారు అన్నారు. మేయరే కొంతకాలం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరానికి నిధులు ఇవ్వడం లేదని ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పిన సందర్భాలు ఉన్నాయని మరి ఇప్పుడు వీటికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు చెప్పాలన్నారు. మేయర్ కు చిత్తశుద్ధి ఉంటే తనహాయంలో చేసిన పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు.

క్రీడలపై యువత ఆసక్తి చూపాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు, జనవరి 19 (నిఘా న్యూస్): క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువకులు ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి రాణించాలని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కార్యాలయం లో పెబ్బేరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొని ఆయన యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల కోసం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు.క్రీడా పోటీలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకంగా తీసుకుని గెలుపోటములు ప్రతి ఒక్కరికి సహజమని ఓటమి చెందిన వారు మరింత కసిగా ఆడి వారి ప్రతిభను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి ఒక్కరూ సమయం చూసుకొని యోగ,ధ్యానం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే క్రీడాకారుల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా వనపర్తి కావాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా క్రీడాకారులపైన ఆసక్తి చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలపై శ్రద్ధ చూపిస్తూ యువకులను ఉత్తేజ పరిచేందుకు సిద్ధంగా ఉందన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నాయకులు, కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎల్లస్వామి,అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, నాయకులు గంధం

రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి,బురమోని రాములు యాదవ్, మాజీ డైరెక్టర్ రాములు, భాను ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దావోస్ కు బయలుదేరిన ముఖ్యమంత్రి

ముగిసిన రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన

హైదరాబాద్, జనవరి 19 (నిఘా న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం సింగపూర్ పర్యటన ముగిసింది. ఈ రెండు రోజుల్లో ఎంతోమంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలతో సీఎం, మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. తెలంగాణ, హైదరాబాద్ లోని అవకాశాలను వారికి వివరించి. ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కాగా, ఆ బృందం అక్కడి నుంచి నేరుగా దావోస్ లో జరగబోయే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కు బయలుదేరింది.

ప్రకాశం పార్క్ లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్

తిరుపతి, జనవరి 19 (నిఘా న్యూస్): తిరుపతి మున్సిపల్ ప్రకాశం పార్క్ లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్, నగర టిడిపి నాయకులు వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. తిరుపతి కపిల్ తీర్థం మార్గంలో గల మున్సిపల్ ప్రకాశం పార్కు వాకర్స్ అసోసియేషన్ నాయకులు జగన్నాథం టిడిపి నాయకులు మానవ హారం ఏర్పాటు, ప్రకాశం పార్క్,ఎన్టీఆర్ విగ్రహం తిమ్మి నాయుడుపాలెం, ఎన్టీఆర్ సర్కిల్ టౌన్ క్లబ్ నందు క్లీన్ అండ్ గ్రీన్ చెట్లు నాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు తిరుపతి నగరపాలక సంస్థ కార్పొరేటర్ అనిత యాదవ్ పార్లమెంట్ సభ్యులు నరసింహ యాదవ్, సాప్ చైర్మన్ రవి నాయుడు, కమిషనరు అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ మక్కి యాదవ్ మరియు, జగన్నాథం, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిబంధనలు సవరించండి

పేదరికానికి పని దినాలు కొలబద్ధ కాదు

బికెఎంయు ఆధ్వర్యంలో భట్టివిక్రమార్కకు వినతి

మధిర, జనవరి 19 (నిఘా న్యూస్): ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిబంధనలు సవరించాలని జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలతో ముడిపెట్టి లబ్దిదారులను ఎంపిక చేయరాదని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ఆదివారం ఎర్రుపాలెం మండల పర్యటనకు వచ్చిన భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత నిబంధనల ప్రకారం అనేక మంది అర్హులు లబ్దిదారులుగా ఎంపికయ్యే పరిస్థితి లేదని తెలిపారు. సెంటు భూమి లేని వారు వేలాది మంది 20 రోజులు పాటు జాతీయ ఉపాధి హామీ పథకం పనికి హాజరు కానివారు ఉన్నారన్నారు. ఉపాధి హామీ పథకంలో సకాలంలో కూలీ డబ్బులు రాసందున వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులకు వెళ్తున్నారని ఈవిషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు.పేదరికానికి ఉపాధి హామీ పని దినాలు కొలబద్ద కాదని వెంకటేశ్వరరావు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన భట్టివిక్రమార్క పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెరుమాళ్లపల్లి ప్రకాషరావు, తలారి రమేష్ తదితరులు ఉన్నారు.

కులగణనలో లేకున్నా రేషన్ కార్డులు

హైదరాబాద్, జనవరి 19 (నిఘా న్యూస్): రేషన్ కార్డుల విషయంలో ఎవరూ అపోహపడకండని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో లెక్క చెప్పాలన్నారు. జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఇస్తున్నాం, ఇది నిరంతర ప్రక్రియ కులగణన జాబితాలో ఉన్నా లేకున్నా అర్హత ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు ప్రజాపాలన, గ్రామ సభల్లో పెట్టుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటాం అని తెలిపారు.

వైసిపి అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం స్వర్గధామం

తిరుపతి, జనవరి 19 (నిఘా న్యూస్): ఎన్ డి ఏ కేంద్రంగా కూటమి పాలనలో భాగంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నారని. టిడిపి నేత నరసింహ యాదవ్ కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు యాదవ నాయకులు ఈత మాకుల హేమంత్ కుమార్ తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని నాశనం చేసిన వైకాపా కూటమిపాలనపై కుట్రతో, అసత్యపు గ్లోబల్ ప్రచారాలను ప్రజలలోకి పంపుతున్నదని ఆరోపించారు. ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల దోపిడి పాలనలోని నిజాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని గతాన్ని గుర్తు చేశారు. వైకుంఠ ఏకాదశి బైరాగి పట్టెడ దర్శన క్యూలైన్ లో తొక్కిసలాటలో మృతులు ఆరుగురు ఘటనలో భక్తులు స్కూల్ గ్రౌండ్ లో దర్శన టోకెన్స్ కట్టించుకోవడానికి ఎదురు చూస్తుంటే.వైసీపీ కార్పోరేటర్ కి సంబంధించిన వ్యక్తులకు స్పెషల్ గా వీఐపీలు లాగా టోకెన్స్ కట్టించుకోవడం వలనే ఈ తొక్కిసలాట జరిగిందని. ఇందుకు సాక్షాలు ఉన్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో విశాఖ ఉక్కు పోలవరం ప్రాజెక్టు లాంటివి ఎన్నో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా నిద్రావ్యస్థ లో ఉండేవన్నారు. నేడు కేంద్రం ద్వారా వీటన్నింటికీ నిధులు సమకూర్చి సీఎం చంద్రబాబు విజయవంతమైన పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. వైసిపి హయాంలో జరిగిన కష్టాలు, నష్టాలు, దోపిడీలు, హత్యలు, మానభంగాలు లాంటి అన్నింటిని ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మీడియా ముందు గుర్తు చేసుకున్నారు.

ఘనంగా యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు

చిన్నారులకు ప్రోత్సాహకాలు కవులకు సన్మానం

పలమనేరు, జనవరి 19 (నిఘా న్యూస్): పలమనేరులో యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణంలోని నాగమంగళం వద్దనున్న యోగి వేమారెడ్డి ఉద్యానవనంలో అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం పందకు పైగా వేమన పద్యాలు ఆలపించిన చిన్నారులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతిని అందజేశారు. అనంతరం కవులు రచయితలైన డి.కుమార స్వామి రెడ్డి, డాక్టర్ మల్లిచెట్ల

దేవేంద్ర, గండికోట వారిజ, రెడ్డి ప్రకాష్ అశోక్, బాలకృష్ణమూర్తి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు వేమన కీర్తి అజరామరమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగ్గయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు సోమ సుందర్ రెడ్డి, ఉమాదేవి, మీనాక్షిలతో పాటు తెలుగుదేశం పార్టీ వీకోట బైరెడ్డిపల్లి మండలాల అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, పెద్దపంజాని మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సలహాదారు రెడ్డివారి అమర్నాథ్ రెడ్డి, టమోటా మండి యజమాని జయరామిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఇంటలిజెన్స్ అధికారి సుబ్రమణ్యం రెడ్డి మల్లీశ్వర రెడ్డి, వెంకట ముని రెడ్డి,వేమా రెడ్డి మరియు పట్టణ నాయకులు సుధాకర్, లోకేష్, శీను,సుబ్బు, బాబాజాన్, అస్లాం, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవిని వదిలి రమ్మన్నా కొడుకు రాకపోయే

- తల్లడిల్లిన తల్లి బతుకవ్వ
- కాల్వపెల్లి కామ్రేడ్ కు అడవి తల్లి వీడ్కోలు
- బీజాపురం ఎదురుకాల్పుల్లో హతం
- బడే చొక్కారావు, దామోదర్ కు 2.5 కోట్ల రివార్డు ప్రకటించిన ప్రభుత్వం



చింతూరు. జనవరి 19 (నిఘా న్యూస్): భూమికోసం భుక్తికోసం జల్ జంగల్ జమీన్ కోసం అడవిబాట పట్టిన కామ్రేడ్ దామోదర్ చత్తీష్ గడ్ బీజాపురం ఎన్ కౌంటర్ లో హతం అయ్యాడు. ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచేందారు. ఇందులో కొందరు అగ్రనేతలు ఉన్నట్లు అనుమానాలు వచ్చాయి. ఇందులో దామోదర్ బడేచొక్కారావు ఉన్నట్లు మావోయిస్టు పార్టీ లేఖను విడుదలచేసింది. దీంతొ అనుమానాలు నిజమయ్యాయి. ఈవిషయం రాష్ట్రంలోనె సంచలనమైంది. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపెల్లికి చెందిన బడేచొక్కారావు అలియాస్ దామోదర్ బీజాపురం ఎన్ కౌంటర్ లొ మృతిచెందిన విషయం జిల్లాలొ దావనంలా వ్యాపించింది. శనివారం రాత్రే మండల వ్యాప్తంగా తెలిసింది. దీంతొ మండలంలొ నమ్మలేకపోతున్నారు. టీవీలలొ చూసిన వాల్లకు తెలవడంతొ చుట్టుప్పక్కల గ్రామాలకు తెల్సిపోయింది. దామోదర్ కోసం తల్ల, బతు కవ్వ. కొడుకు దామోదర్ కోసం తల్లి బతుకవ్వ ఎదురుచూస్తుంది. 15 రోజుల కిందట ములుగు ఎస్పీ కాల్వపెల్లినీ సందర్సించారు. బడేదామోదర్ తల్లివద్దకు వెల్లారు. అడవిలొ ఉండి సాదించేది ఏమిలేదు లొంగిపోతె ప్రభుత్వ పథకాలను అందిస్తాము. నీ ద్వారసందేసం పంపించమని కోరారు. తల్లికూడ అదే మాట చెప్పింది,చావుకు దగ్గరగా ఉన్నాను కడసారీ చూపైనా చూడటానికి అడవిని వదిలి రా నాయనా దామోదరా అని చెప్పింది. అడవిలొ ఉంటె ప్రాణాలు పోతాయని ఇంటికి రమ్మని ఆదుకుంటామని కోరారు. కన్నతల్లికి కడసారి శవమై కనిపించె. ప్రాణాలతొ చిన్నకొడుకైన దామోదర్ ను కడసారి చూద్దామని తల్లి బతుకవ్వ పిలిచింది. కాని శవమై కనిపిస్తాడని కళలొ కూడ ఊహించలేదు. బీజాపురంలొ జరిగిన ఎన్ కౌంటర్ లొ మృతిచెందిన విషయం తెలవగానే తల్లిప్రాణం తల్లడిల్లింది .కడసారీకూడా నోచుకోక పోతినని వృద్దురాలు విలవిల్లాడింది.

ఉచిత ధాన్య శిక్షణ లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

నిజాంపేట్, జనవరి 19 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా బాచేపల్లి రాధాస్వామి సత్సంగ్ యోగ ధ్యానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య జ్ఞాన ప్రసాద్ బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావు మాట్లాడుతూ సుఖాసనంలో హాయిగా కూర్చుని చేతులు రెండు కలిపి కళ్ళు రెండు మూసుకొని శ్వాసను గమనిస్తూ ఉండాలి, ఏ నమూనా ఏ రూపం ఊహించుకోరాదు. ఓం నమో ధ్యానం చేస్తూ ఉంటే ప్రశాంతత ఉంటుందని అలాగే ఉచ్వాస నిశ్వాసలను గమనిస్తూ ఉండాలి. మధ్యలో అనేక ఆలోచనలు వస్తున్న ఎప్పటికప్పుడు మళ్లీ మళ్లీ శ్వాసమీదకే ధ్యాస మార్చుతూ ఉంటే క్రమంగా ఆలోచన రహిత స్థితి కలుగుతుంది ఈ స్థితి కలిగే అనేక శారీరక నాడి మండల ఆత్మ అనుభవాలను వివరించారు. ఉత్సాహంగా ధాన్యం చేసినట్లయితే శారీరక ఆరోగ్య మానసిక ప్రశాంతత నిత్య జగరు కత ఏకాగ్రత జ్ఞాపకశక్తి బుద్ధి వికాసం సరైన ఆధ్యాత్మిక ఆత్మవిశ్వాసం ఆత్మజ్ఞానం కలుగుతుంది తద్వారా ఆందోళన భయం జీవితం పట్ల విరక్తి వంటివి సంపూర్ణంగా తొలగిపోతాయి. అలాగే ఎవరు ఎలా చేసుకుంటారు వారు దాని ఫలితాన్ని అలానే అనుభవిస్తారని పేర్కొన్నారు. సత్యాన్ని తెలుసుకొని ధర్మాన్ని ఆచరించాలని, జీవ హింస మాని ధ్యానం చేయాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కోరారు. కర్మ సిద్ధాంతం అనేది ప్రతి ఒక్కరి వ్యక్తిగత, ఆధ్యాత్మిక జీవితానికి పునాది బ్రహ్మర్షి ప్రతిజి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్, భాస్కర్ మల్లేశం గంగాధర్ అంజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత సమానత్వ సంగమంగా మహాకుంభ మేళా

మన్ కి బాత్ లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 19 (నిఘా న్యూస్): మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణ మన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

ఘట్కేసర్‌లో పల్టీ కొట్టిన డీసీఎం

పలువురికి తీవ్ర గాయాలు
ఇద్దరి పరిస్థితి విషమం,
ఆసుపత్రికి తరలించిన పోలీసులు

ఘట్కేసర్, జనవరి 19 (నిఘా న్యూస్): ఘట్కేసర్‌లో 35మందితో కూడిన డీసీఎం వ్యాను పల్టీ కొట్టిన సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై యాదగిరిగుట్టకు వెళ్లి తిరిగి హైదరాబాద్ వైపు వస్తున్న డీసీఎం ఘట్కేసర్ మైసమ్మ గుట్ట దగ్గరకు రాగానే పల్టీ కొట్టినట్లు వారు తెలిపారు. ఇందులో 35 మంది ఎల్బీనగర్ నుండి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దైవ దర్శనానికి శనివారం బయలుదేరారు. వారు తిరిగి ఆదివారం మధ్యాహ్నము తర్వాత బయలుదేరి వస్తుండగా మార్గమధ్యంలో ఘట్కేసర్ గట్టు మైసమ్మ తల్లి ఆలయం దగ్గరకు రాగానే అదుపుతప్పి పార్కు చేసిన వాహనాలపై దూసుకెళ్లిందని, ఆ సమయంలో డ్రైవర్ కు ఏమీ అర్థం కాక సైడ్ కు మళ్ళింపగా సర్వీసు రోడ్డుకు దిగుతుండగా పల్టీ కొట్టింది. దీంతో బస్సులో ఉన్న 35మంది ఒక్కసారిగా ఉలిక్కిపడి భయంతో కేకలు వేయడంతో, మైసమ్మ జాతరకు బందోబస్తులో ఉన్న పోలీసులు చూసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కిందపడిన క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని సీఐ పరశురాం తెలిపారు. ఆ సమయంలో ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర సందర్భంగా వచ్చి వెళ్తున్న సామల నవీన్, మంజుల వారి పిల్లలు చందన విగ్నేష్ వారి బంధువులు భవ్యశ్రీ యశ్వంత్ లను ఈ డీసీఎం వెనుక నుండి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యారని నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పరశురాం తెలిపారు.

విశాఖలో క్రికెట్ బెట్టింగ్ ముఠా

విశాఖపట్నం, జనవరి 19 (నిఘా న్యూస్): విశాఖ నగరంలో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా కలకలం రేపింది. ఈ ముఠా సభ్యులకు కొన్నేళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా ఆన్ లైన్ ఆఫ్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఏకంగా 176 కోట్లు కొల్లగొట్టారు. టాస్క్ ఫోర్స్,సైబర్ క్రైమ్ పోలీసులు చేసిన జాయింట్ ఆపరేషన్లో ఇప్పుడు వరకు మొత్తం ఎనిమిది మంది బుకీలను పట్టుకున్నారు.వీరు వద్ద నుంచి 45 లక్షలు సీజ్ చేసి 80 నకిలీ అకౌంట్లను బ్యాంకు పాస్ బుక్కులను పోలీసులు గుర్తించారు.

టిడిపి కార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యే నాని

ఏనుగుల దాడిలో రాకేష్ చౌదరి మృతి

చంద్రగిరి, జనవరి 19 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలంలో ఏనుగుల దాడిలో రాకేష్ చౌదరి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. మారుపూరి తరిష్ బాబు(రాకేష్ చౌదరి)మృతదేహం స్వగ్రామం మామిడి మానుగడ్డకు చేరుకోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శనివారం అర్ధరాత్రి ఘటన చోటు చేసుకుంది. మృతదేహాన్ని చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించి అనంతరం స్వగ్రామానికి తీసుకువచ్చారు.

రాకేష్ చౌదరి పార్థివదేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబం నివాళులు అర్పించారు. స్వగ్రామంలో అంత్యక్రియలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దగ్గరుండి జరిపించారు.అంత్యక్రియలలో పాడే మోసి కార్యకర్త రుణం తీర్చుకున్నారు.రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులకు నేనున్నానని భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.

సలాములు సన్మానాలు కాదు...

మున్సిపల్ కార్మికుల కడుపు నింపండి

- **తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభలు**
- **హాజరైన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

మహబూబాబాద్, జనవరి 19(నిఘా న్యూస్): తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలు మహబూబాబాద్ పేరాల కట్టయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూరగాయల కేంద్రం నుండి ఎమ్మార్వో ఆఫీస్ నెహ్రూ సెంటర్ ప్రభుత్వ ఆస్పటల్ సెంటర్ మార్కెట్ నుండి పేరాల కట్టయ్య భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రామయ్య సంస్థ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభకు జి.రామయ్య అధ్యక్షత వహించగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణ. టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్య. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ప్రవీణ్. ప్రసంగంతో పాటు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ పట్టణాలను సుందరంగా మార్చుతున్న మున్సిపల్ కార్మికులకు పాలకులు సన్మానాలు చేయడం, సలాములు కొట్టడం కాదు వాళ్ల కుటుంబాన్ని పోషించుకోవడానికి కనీస వేతనం అమలు చేయాలని గుమ్మడి నర్సయ్య ప్రభుత్వానికి హితవు పలికారు. రాజకీయ నాయకులు కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని అన్నారు. కార్మికులను మనుషులుగా చూసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 17మున్సిపల్ కార్పొరేషన్ 129మున్సిపాలిటీలలో సుమారు 60వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, కార్మికులు ఉన్నారని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి.ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులన్నారు. ఇలా ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకవర్గాల తప్పిదమన్నారు,గత కెసిఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదన్నారు. మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వక పోవడం కరోనా కష్టకాలంలో పారితోషకం ఐదు వేల రూపాయలు, వాటర్ సప్లై కార్మికులకు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటించిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీయుసీఐ రాష్ట్ర నాయకులు కిరణ్,యాకుబ్ షావళి, మల్లేశం, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యంతో పాటు యూనియన్ నాయకులు నారాయణ కిరణ్ మహేందర్ గురువయ్య నారాయణ వెంకటేశ్వర్లు కుమార్ యాదమ్మ భూలక్ష్మి నాగమ్మ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 మున్సిపాలిటీల ప్రతినిధులు హాజరయ్యారు.

నేత్రపర్వంగా గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

నిత్యకళ్యాణం పచ్చతోరణానికి శ్రీకారం చుట్టిని జీయర్ స్వాములు
గోదాగోకులం ధార్మిక సేవలు ప్రశంసనీయం
మాజీ మంత్రి టి.జి.వెంకటేశ్

కర్నూలు, జనవరి 19 (నిఘా న్యూస్): కర్నూలు శివారులోని గోదాగోకులం నందు వెలిసిన శ్రీ గోదా రంగనాథుల స్వామివారి కల్యాణమహోత్సవం అత్యంత నయన మనోహరంగా జరిగినది. ఈ వేడుకలో వేలాది మంది భక్తులు వివిధ ప్రదేశాల నుండి పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి అనుగ్రహ భాషణంతో ఆద్యంతం హృదయోల్లాసంగా, జరిగినది. వేద పండితులు రమేశ్ భట్టారాచార్యులు, కిరణ్ భట్టారాచార్యులు, లక్ష్మీనారాయణాచార్యులు మహేశాచార్యులు, ఆధ్వర్యంలో సభా ప్రార్థన, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, గోత్ర ప్రవరలు, పాదపక్షాళన, కన్యాదానం, మంగళాష్టకాలు, గుడజీలకరం, మంగాళ్య పూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణం, వారణమాయిరం, మాలమార్పిడి, శాత్తుమురై, తీర్థ ప్రసాద గోష్టి, మొదలైన తంతులు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో టి.సాయిరాం, యం.బాలస్వామి, వై.రమణ కళా బృందం సందర్భోచితమైన కీర్తనలతో ఆద్యంతం అలరింపచేశారు. పాల్గొన్న వేలాది మంది భక్తులకు గోదా గోకులం పరివారం షడ్రుచోపేతమైన భోజనాలు అందించారు.

నిత్యకళ్యాణం పచ్చ తోరణానికి శ్రీకారం..

విశ్వ కళ్యాణ శ్రేయస్సుకై గోదాగోకులం కేంద్రంగా నిత్యకళ్యాణం పచ్చ తోరణానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామివారు శ్రీకారం చుట్టారు. నేటి నుండి 365 రోజులు స్వామి వారికి ఈ కళ్యాణ వైభోగం నిర్వహించ నున్నట్లు వారు తెలిపారు. గోదాగోకులం ధార్మిక సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేశ్ కొనియాడారు. ఇక్కడికి వచ్చినప్పుడల్లా ఎంతో ప్రశాంతత దొరుకుతుందని, ప్రతి ఒక్కరూ ధార్మిక చింతన అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి బృందానన రామానుజ జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామి, తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు పెరుగు పురుషోత్తం రెడ్డి, టి.జి.శివరాజ్, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, యం.రాంభూపాల్ రెడ్డి, ఇటిక్యాల పుల్లయ్య, గోదాగోకులం సభ్యులతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించని డిప్యూటీ మేయర్

పార్కును ప్రారంభించిన కార్పొరేటర్ జిల్లెల అరుణ

బాలాపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 డివిజన్ శివ సాయి నగర్ కాలనీలో అర్బన్ ఫారెస్ట్ నిధులతో అభివృద్ధి చేసిన పార్క్, వాకింగ్ ట్రాక్ లను కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జిల్లెల అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 28వ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు, కాలనీవాసులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం కృషి చేస్తూ డివిజన్ అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగానే అర్బన్ ఫారెస్ట్ అధికారులతో చర్చించి, మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లుగా తెలిపారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి ఎంతో సహాయ సహకారాలు అందించారని, అధికారులు సహకరించినా కొందరు స్థానిక కార్పొరేటర్లతో అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. పార్కు పనులు పూర్తి కావడంతో తాము ఎమ్మెల్యేను కలిసి ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించగా, ఆమె ఈనెల 18న ప్రారంభోత్సవం కార్యక్రమం పెట్టుకోవాలని సూచించగా కమిషనర్ జ్ఞానేశ్వర్ కూడా ప్రారంభోత్సవ విషయాన్ని తెలిపామని అన్నారు. కానీ డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి స్థానిక కార్పొరేటర్‌ను అయిన తనకు కానీ, కమిషనర్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వాట్సాప్ గ్రూపుల్లో ఈ నెల 20న ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని పోస్ట్ చేయడంతో కాలనీవాసులు గందరగోళానికి గురయ్యారని, ఇది తన సొంత కార్యక్రమం కాదని కాలనీవాసులకు, అభివృద్ధికి సంబంధించిన విషయమని డిప్యూటీ మేయర్ ఇలా వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆమె వాపోయారు. ముందుగా తమకు సమాచారం ఇచ్చి ఉంటే అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేసుకునే వాళ్ళమని తెలిపారు. ఈ విషయంపై కమిషనర్ ను మేయర్ ను అడిగితే తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారని అన్నారు.

ఎల్ఆర్ఎస్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

తొలుత ఫీజు చెల్లించిన వారు మిగతా సొమ్మును కట్టి రెగ్యులరైజ్ చేయించుకోవాలి

బాలాపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): 2020 సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా వెయ్యి రూపాయలు చెల్లించి తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నవారు మిగతా ఫీజు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీం గడువు ముగుస్తున్నందున గతంలో 1000 రూపాయలు చెల్లించిన వారు, వారి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, లింక్ డాక్యుమెంట్స్ సమర్పించి మిగతా రుసుము చెల్లించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

మీర్ పేట్‌లో పండగ సాయన్న విగ్రహావిష్కరణ

- **నిజాం నిరంకుశత్వానికి ప్రశ్నించిన నాయకుడు**
- **విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే సబితా రెడ్డి, ఎంపీ కొండా**

బాలాపూర్, జనవరి 19 (నిఘా న్యూస్): ప్రజా వీరుడు, ధీరుడు బహుజన నాయకుడు పండుగ సాయన్న అత్యంత ధీరునిగా సాహస వంతునిగా ఎరిగిన సాయన్న చిన్ననాటి నుంచి అన్యాయాలను ఎదిరించి పేదల పక్షాన నిలబడ్డ గొప్ప నాయకుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి కొనియాడారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు శివ శంకర్ ముదిరాజ్, జిల్లెల గూడా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సబితా రెడ్డి, చేవెళ్ల ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నీలం మధు, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, బొర్ర జ్ఞానేశ్వర్ తదితరులు విచ్చేసి పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. అత్యంత ధీరునిగా సాహసవంతునిగా ఎదిగిన సాయన్న చిన్ననాటి నుంచి అన్యాయాలు ఎదిరించి పేదల పక్షాన నిలబడ్డ ధీరుడు అని కొనియాడారు. అంతేకాకుండా ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు ఎదురు తిరిగి అక్రమంగా దోచుకున్న ధాన్యాన్ని, ధనాన్ని తన దగ్గర దాచుకోకుండా పేదలకు పంచిపెట్టిన వీరుడు అని కొనియాడారు. పేదల పాలిట ఆపద్బాంధవుడుగా ఆకలికి అలమటించే నిరుపేదల ఆకలి తీర్చే సాయన్నగా గుర్తింపు పొందాడు. పండుగ సాయన్న యావత్ తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అతని చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటువంటి వీరుడి విగ్రహం ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు. ఈ ప్రదేశాలు జన సందోహంతో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఉందన్నారు. పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అన్యాయం ఎక్కడ జరిగిన ఎదురించే తత్వం కలిగి ఉండాలని, పండగ సాయన్న జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు చిగురింత పారిజాత, దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగలు విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పో పద్మ భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కొంతం విజయ్ లక్ష్మీ రాజు ముదిరాజ్, గజ్జెల రామచందర్, శ్రీశైలం, బొక్క రాజేందర్, మాధవి రమేష్, నాయకులు నరసింహ ముదిరాజ్ దయానంద్ ముదిరాజ్, చింతల రాఘవేందర్ ముదిరాజ్, దండు గణేష్ ముదిరాజ్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ చంద్రయ్య ముదిరాజ్, మన్నె జయేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి మహిళ సజీవ దహనం

నిజాంపేట్, జనవరి19 (నిఘా న్యూస్): గ్యాస్ సిలిండర్ పేలి మహిళా మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం నాగధర్ గ్రామంలో దివ్యాంగురాలు కంది ప్రేమల (48)ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగగా, ఇంట్లో నిద్రిస్తున్న ప్రమీల సజీవ దహనం అయ్యారని స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అములుకున్నాయి.

దశదిన కర్మ

స్వస్తిశ్రీ శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్యమాస శుద్ధ త్రయోదశి
తేది 11-1-2025 శనివారం సా॥ గం॥ 6-16 ని॥లకు
మా అమ్మగారు
శ్రీమతి సిలివేరు ప్రమీల గారు
పరమ పదించారని తెలుపుటకు చింతించుచున్నాము.
తేది : 20-01-2025 సోమవారం దశదిన కర్మ
మా స్వగృహమున జరుపబడును. కావున తామంతా
విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.
కార్య స్థలం :
ఇంటి నెం. 7-69/6, శ్రీ సాయి నగర్ కాలనీ, స్ట్రీట్ నెంబర్ 9,
మేడిపల్లి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా - 500 098

కుమార్తె - అల్లుడు
శ్రీమతి పున్న వనజ - శ్రీ పున్న మోహన్
శ్రీమతి కూరపాటి విమల - శ్రీ కూరపాటి శ్రీధర్ రావు

భర్త
శ్రీ సిలివేరు యాదగిరి
మనుమండ్లు - మనుమరాండ్లు

కొడుకు - కోడలు
శ్రీ సిలివేరు వేణుగోపాల్
శ్రీమతి సిలివేరు స్వప్న

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com